



# విజయభాను







విశాఖపట్నం, గురువారం 03-01-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 98 పేజీలు : 8 వెల : 1 రూపాయి


### పేదరికం లేని సమాజమే

# జీవితాశయం



- ఎన్ని మాటలన్నా అందుకే భరిస్తున్నా
- 11 ధర్మపోరాట దీక్షలు చేశా
- కుప్పంలో జన్మభూమి - మా ఊరు
- సీఎం చంద్రబాబు నాయుడు

కుప్పం: పేదరికం లేని సమాజ నిర్మాణమే తన ధ్యేయమని, పేదరికం లేని సమాజం చూడాలనేది తన జీవితాశయమని ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రానికి న్యాయం జరిగే వరకు పోరాడతానని, వెనక్కి తగ్గే ప్రసక్తేలేదన్నారు. తాను చేస్తున్న పోరాటం తన కోసం కాదని, రాష్ట్రం కోసం, భావితరాల భవిష్యత్తు కోసమేనన్నారు. చంద్రబాబుకు ఆక్రోశం ఉందంటూ నిన్న ఏఎన్ఐ వార్తా సంస్థ ముఖాముఖిలో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై ఏపీ సీఎం మరోసారి స్పందించారు. ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రం వ్యవహరిస్తున్న తీరుపట్ల తప్పకుండా తనకు కోపం, ఆవేశం, బాధ ఉన్నాయన్నారు. తన కోపానికి ప్రధాన కారణం మోదీ ప్రభుత్వం ఏపీ ప్రజలను నమ్మించి మోసం చేయడమేనన్నారు. అందుకే కేంద్రంపై తాము పోరాటం చేస్తున్నామని, ఇప్పటివరకు 11 ధర్మపోరాట దీక్షలు నిర్వహించినట్టు చెప్పారు. బుధవారం చిత్తూరు జిల్లా కుప్పంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు మాట్లాడారు. తెలంగాణలో మహాకూటమి ఓడిపోవడంతో తాను ఆక్రోశంతో ఉన్నానని, దేశంలో పెట్టే మహాకూటమి విజయవంతం కాదని ప్రధాని చేసిన వ్యాఖ్యలపై చంద్రబాబు మండిపడ్డారు. దేశానికి మోదీ ఏం చేశారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశానికి మంచి జరుగుతుందనే ఉద్దేశంతో ప్రజలు ఓట్లు వేసి గెలిపించారన్నారు. ప్రమాదంలో పడిన దేశాన్ని కాపాడుకుంటూనే.. మరోవైపు రాష్ట్రానికి న్యాయం చేసుకోవాలన్నారు. అందుకే కేంద్రంపై రాజీలేని పోరాటం చేస్తున్నట్టు చెప్పారు. మరోవైపు, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని, ఇటీవల తనపై అసభ్యంగా మాట్లాడారని అన్నారు. తన వద్ద మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇష్టానుసారంగా మాట్లాడినా తాను ప్రజల కోసమే భరిస్తున్నానని చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి కేంద్ర సంస్థలను ఇవ్వలేదని, ద్రవ్యలోటును పూడ్చలేదని మండిపడ్డారు. వెనుకబడిన జిల్లాలకు ఇచ్చిన నిధుల్ని సైతం వెనక్కి తీసుకున్నారని దుయ్యబట్టారు. కడపలో ఉక్కు పరిశ్రమ పెట్టమంటే,

తరువాయి 2లో..

### శీతాకాల సమావేశాల్లో వాయిదాల పర్వం

# కొన'సాగుతోంది'

- ప్రజలు మనల్ని చూసి నవ్వుతున్నారు
- దయచేసి సహకరించండి
- కావేరి, తలాక్, రఫేల్‌పై కీలక చర్చలు
- రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్య నాయుడు



దిల్లీ: కీలక అంశాలపై చర్చలు జరగకుండా సభ్యులు ప్రవర్తిస్తున్న తీరుపై రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్లమెంటు సభ్యుల ప్రవర్తన చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన అన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఉభయసభలు పలు అంశాలపై చర్చలు జరగకుండా వాయిదాలు పడుతుండటంపై ఆయన బుధవారం

తరువాయి 2లో..

# దమ్ముంటే చర్చకు రండి

**చంద్రబాబుకు ఉండవల్లి సూటి ప్రశ్న**

**టీడీపీ శ్వేతపత్రంపై చర్చించాలని సవాల్**



రాజమండ్రి : శ్వేతపత్రం పేరుతో చంద్రబాబు నాయుడు ఏపీ ప్రజల్ని మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ మండిపడ్డారు. 10 రోజులు అమరావతిలోనే ఉంటానని దమ్ముంటే టీడీపీ ప్రభుత్వ శ్వేతపత్రంపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఓవైపు ఏపీ టాప్‌లో ఉందంటూ శ్వేతపత్రంలో గొప్పలు

తరువాయి 2లో..

# సంచలనం కోసమే జగన్‌పై దాడి

- ఎలాంటి కుట్ర.. కోణం.. లేదు
- కీలక వివరాలు వెల్లడి
- విశాఖ నగర పోలీసు కమీషనర్



విశాఖ సిటీ: విశాఖ విమానాశ్రయంలో గతేడాది అక్టోబరు 25న ఏపీ ప్రతిపక్షనేత జగన్‌పై జరిగిన దాడి కేసులో ఎలాంటి కుట్ర కోణం లేదని పోలీసుల దర్యాప్తులో తేలినట్టు విశాఖ నగర పోలీస్ కమిషనర్ మహేశ్‌చంద్ర లడ్డా స్పష్టంచేశారు. బుధవారం మధ్యాహ్నం నగర పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ కేసు వివరాలను వెల్లడించారు. నిందితుడు శ్రీనివాస్ వెల్డర్‌గా, కేక్ మాస్టర్‌గా, కుక్‌గా పలు చోట్ల పనిచేశాడని సీపీ తెలిపారు. అతను సంచలనం కోసమే జగన్‌పై దాడి చేశాడు తప్ప మరో ఉద్దేశం ఏమీ లేదని

తరువాయి 2లో..

# కిడ్నీ బాధితులకు రూ.10వేల పింఛను ఇస్తాం

- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి
- ఇచ్ఛాపురంలోకి జగన్ పాదయాత్ర
- జగనన్నను కలిసిన కిడ్నీ బాధితులు

శ్రీకాకుళం : అధికారంలోకి వచ్చిన తర్వాత కిడ్నీ బాధితులకు నెలకు రూ.10వేల పెన్షన్ అందిస్తామని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. పాదయాత్రలో ఉన్న వైఎస్ జగన్‌ను లోహరబంధ పరిధిలోని ఏడు గ్రామాల కిడ్నీ బాధితులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను జననేతకు విన్నవించుకున్నారు. కిడ్నీ బాధితులకు ఎలాంటి పెన్షన్‌లు ఇవ్వడం లేదని, ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందడం లేదని మొరపెట్టుకున్నారు. రోగులకు సరిపడా డయాలసిస్ సెంటర్‌లు కూడా లేవని చెప్పారు. కిడ్నీ, తితిలీ తుపాను

తరువాయి 2లో..





వార్త 8వ పేజీలో..

**అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు**

రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా










# నేటి నుంచి జర్నలిస్టుల క్రీడా సంబరాలు

## వి.జె.ఎఫ్. - సి.యం.ఆర్. ఇంటర్ మీడియా స్పోర్ట్స్‌కు సన్నద్ధం
## ఘనంగా లోగో ఆవిష్కరణ



విశాఖపట్నం : వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ - సి.యం.ఆర్. గ్రూప్ సంయుక్తంగా గురువారం నుంచి వారంరోజుల పాటు జర్నలిస్టుల క్రీడా సంబరాలను నిర్వహించనున్నట్లు వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, సోడిశెట్టి దుర్గారావులు తెలిపారు. విశాఖ స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ సహకారంతో క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నట్లు వీరు చెప్పారు. ఇందుకు సంబంధించిన టోర్నీ లోగోను బుధవారం ఉదయం డాబాగార్డెన్స్ వి.జె.ఎఫ్. ప్రెస్‌క్లబ్‌లో పాలకవర్గసభ్యులంతా కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గురువారం ఉదయం 9 గంటలకు పోర్టు స్టేడియంలో జర్నలిస్టుల క్రీడా సంబరాలు ప్రారంభమవుతాయన్నారు.
తొలుత ఇండోర్ గేమ్స్, తదుపరి క్రికెట్ పోటీలు నిర్వహిస్తామన్నారు. టోర్నీ ఛైర్మన్ సోడిశెట్టి దుర్గారావు మాట్లాడుతూ క్రికెట్‌కు సంబంధించి ఇప్పటి వరకు 12 జట్లు తమ పేర్లను నమోదు చేసుకున్నాయన్నారు. గురువారం ఉదయం అథ్లెటిక్స్, మధ్యాహ్నం నుంచి చదరంగం, కెరమ్స్, సెటిల్ తదితర పోటీలు నిర్వహిస్తామన్నారు.

టోర్నీలో పాల్గొనే జర్నలిస్టులంతా ఇప్పటికే తమ వివరాలు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. కావున జర్నలిస్టులంతా హజరై టోర్నీని జయప్రదం చేయాలని వీరు కోరారు.

ఈ కార్యక్రమంలో వి.జె.ఎఫ్. ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్, టి. నానాజీ, విశాఖ స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు ఉమా శంకరబాబు, భాస్కర్, ఎ.ఎన్.ఆర్, వి.జె.ఎఫ్ జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గసభ్యులు ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, సనపల మాధవరావు, గిరిబాబు, గయాజ్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కొందరికి డబ్బే ముఖ్యం..

## దేశ భద్రత పట్టదు .. రాహుల్‌కు జైట్లీ కౌంటర్



దిల్లీ: రఫేల్ ఒప్పందంపై లోక్‌సభలో చర్చ జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీల మధ్య మాటల యుద్ధం జరిగింది. ప్రధాని మోదీ, ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన రాహుల్‌పై జైట్లీ ధ్వజమెత్తారు. కొందరు సహజంగా నిజాలను ఇష్టపడరని జైట్లీ రాహుల్‌ని ఉద్దేశించి అన్నారు. ఆయన రఫేల్ ఒప్పందంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలో జరిగిన రక్షణ కుంభకోణాల్లోని కుట్రదారులు ఇప్పుడు మోదీ ప్రభుత్వంపై వేలెత్తి చూపిస్తున్నారని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పును కూడా రాహుల్ ఎలా సవాలు చేస్తారని ప్రశ్నించారు.

కనీసం యుద్ధ విమానం అంటే ఏంటో తెలియని వ్యక్తి ఇప్పుడు కాంగ్రెస్‌కు అధ్యక్షత వహిస్తున్నారంటూ విమర్శలు చేశారు.

కొందరు డబ్బుకు సంబంధించిన విషయాలను బాగా అర్థం చేసుకుంటారు, కానీ జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలు అర్థం చేసుకోలేరు అని జైట్లీ దుయ్యబట్టారు. నేషనల్ హెరాల్డ్ కేసు, అగస్టా వెస్ట్‌ల్యాండ్ కుంభకోణాలను లేవనెత్తడంతో పాటు బోఫోర్స్ కుంభకోణంలో దళారిగా వ్యవహరించిన ఖత్రోకీ పేరును ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. రఫేల్ డీల్‌కు సంబంధించిన పత్రాలు గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ పడక గదిలో ఉన్నాయని గోవా మంత్రి ఫోన్‌లో మాట్లాడిన టేప్ ఉందని రాహుల్ చేసిన వ్యాఖ్యలపై జైట్లీ మండిపడ్డారు. అందులో ఏమాత్రం నిజం లేదని, అది కల్పిత టేప్ అని పారికర్ ఇప్పటికే ఖండించారు.. అయినా రాహుల్ అసత్య ఆరోపణలు చేస్తూనే ఉన్నారు అని జైట్లీ పేర్కొన్నారు.

# గుజరాత్‌ను మించిపోతామని మోదీకి ఆక్రోశం

## అందుకే రాష్ట్రానికి నిధులివ్వడం లేదు
## ప్రధానికి సీఎం చంద్రబాబు కౌంటర్

అమరావతి: తానేదో ఆక్రోశంలో ఉన్నానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. గుజరాత్‌ను, ఏపీ ఎక్కడ మించిపోతుందేమోనన్న ఆక్రోశం మోదీదని ఎద్దేవాచేశారు. అందుకే రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా అక్కసు వెల్లగక్కారని చంద్రబాబు విమర్శించారు. తానూ, మోదీ ఇద్దరం ముఖ్యమంత్రులుగా పనిచేశామని, మోదీ అహ్మదాబాద్‌కు చేసిందేమీ లేదు గానీ, తాను హైదరాబాద్‌ను అభివృద్ధి చేశానని సీఎం చెప్పారు.

# ప్రజా సేవచేసి రుణం తీర్చుకుంటున్నాం

## ఆరో విడత జన్మభూమిలో ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: గత ఎన్నికలలో ఘన విజయం అందించిన ప్రజలకు సేవచేసి రుణం తీర్చుకుంటున్నాని ఆరోవిడత జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ వ్యాఖ్యానించారు. ఇందిరా ప్రిదర్శిని మున్సిపల్ స్టేడియంలో జన్మభూమి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.

ఈ సందర్భంగా పేదలకు ఇళ్లపట్టాలు, చంద్రన్నకానుకలు, గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఆయన స్వయంగా పేద ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం నిరంతరం ప్రజల్లోనే ఉంటూ అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రజాదర్బార్లతో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు.

# హైకోర్టు విభజనపై పిటిషన్ కొట్టివేత



దిల్లీ: ఉమ్మడి హైకోర్టు విభజనను తాత్కాలికంగా వాయిదా వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఇప్పటికే రెండు హైకోర్టులకు సంబంధించి వేర్వేరుగా ప్రమాణ స్వీకారాలు కూడా పూర్తైన నేపథ్యంలో జోక్యం చేసుకోలేమంటూ పిటిషనర్ల వాదనను తోసిపుచ్చింది.

ఏపీ రాజధాని అమరావతిలో హైకోర్టు భవనాలు, జడ్జిల నివాస సముదాయాలు పూర్తయ్యే వరకు హైకోర్టు విభజన తాత్కాలికంగా వాయిదా వేయాలని ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం సుప్రీం కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. తొలుత అత్యవసర విచారణ చేపట్టాలన్న అభ్యర్థనను తిరస్కరించిన సుప్రీం కోర్టు... బుధవారం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పిటిషనర్ల వాదనను జస్టిస్ ఏకే సిక్రి, జస్టిస్ అబ్దుల్ నజీర్‌లతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. ఇప్పటికే రెండు హైకోర్టులు ఏర్పాటు కావడంతో జోక్యం చేసుకోలేమని స్పష్టంచేసింది.

# కంటైనర్‌ను ఢీకొన్న కారు

- నలుగురి మృతి
- ఓ శుభకార్యానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం



గుంటూరు: చెన్నై-కోల్‌కతా 16వ నంబరు జాతీయ రహదారిపై బుధవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. చిత్తూరు జిల్లా ములకలచెరువు గ్రామానికి చెందిన ఏడుగురు కారులో తూర్పుగోదావరి జిల్లా యర్రవరంలో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి వస్తున్నారు. యడ్లపాడు మండలం వంకాయలపాడు వద్ద ముందు వెళ్తున్న కంటైనర్‌ను వీరి కారు బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన ఏడుగురిని 108 సిబ్బంది గుంటూరు కాటూరి మెడికల్ వైద్య కళాశాలకు తరలించారు. చికిత్స పొందుతూ నలుగురు మృతి చెందారు. మృతి చెందిన వారిలో డ్రైవర్‌తో పాటు బాలుడు, యువతి, మహిళ ఉన్నారు. సంఘటనపై యడ్లపాడు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# శబరిమల ఆలయంలోనికి ఇద్దరు మహిళల ప్రవేశం

## పందళ రాజకుటుంబీకుల అసంతృప్తి
## సంప్రోక్షణ తర్వాత తెరుచుకున్న ఆలయం



ముంబయి: కేరళలోని పవిత్ర శబరిమల ఆలయంలోకి 50ఏళ్ల లోపు ఇద్దరు మహిళలు ప్రవేశించడం తీవ్ర దుమారానికి దారితీసింది. మహిళల ప్రవేశంతో ఆలయాన్ని మూసివేసి సంప్రోక్షణ చేపట్టారు. ప్రధాన అర్చకుడి ఆదేశాలతో బుధవారం ఉదయం దాదాపు గంట పాటు ఆలయ ద్వారాలను మూసి శుద్ధి చేశారు. అనంతరం మళ్లీ ఆలయాన్ని తెరిచి భక్తుల దర్శనానికి వీలు కల్పించారు.
మహిళలు ఆలయాన్ని దర్శించుకున్న విషయం తెలియగానే శబరిమల ఆలయ నిర్వాహకులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఆలయాన్ని శుద్ధి చేయాలని ప్రధాన అర్చకుడు ఆదేశించారు. దీంతో ద్వారాలను మూసివేసి సంప్రోక్షణ చేపట్టారు. తాజా ఘటనపై పందళం రాజ కుటుంబీకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయ సంప్రదాయాలను తప్పనిసరిగా పాటించాలి. వాటిని మార్చడానికి మేం ఎప్పుడూ మద్దతివ్వం. ఆలయాన్ని శుద్ధి చేయాల్సిందే అని పండలం రాజవంశీకులు శశి వర్మ అన్నారు.

కోజికొడె జిల్లాకు చెందిన న్యాయవాది బిందు, సామాజిక కార్యకర్త కనకదుర్గ బుధవారం తెల్లవారుజామున 3.45 గంటల ప్రాంతంలో అయ్యప్ప ఆలయాన్ని దర్శించుకున్నారు. వీరిద్దరూ హడావుడిగా ఆలయంలోకి వెళ్తున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అనంతరం కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. కాగా.. వీరి ప్రవేశంపై భాజపా కార్యకర్తలు, అయ్యప్ప భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన చేయనున్నట్లు ప్రకటించారు.

మొదటి పేజీ తరువాయి

# పేదరికం లేని సమాజమే జీవితాశయం

పెట్టమనే విధంగా కేంద్రం మాట్లాడితే తామే సాహసం చేసి పరిశ్రమను పెట్టుకొనేందుకు సిద్ధపడ్డామని చంద్రబాబు తెలిపారు. విశాఖ రైల్వేజోన్, దుగరాజపట్నం పోర్టు... ఇలా విభజన చట్టంలో పేర్కొన్న ఏ పనీ కేంద్రం చేయడంలేదని సీఎం దుయ్యబట్టారు.

# శీతాకాల సమావేశాల్లో వాయిదాల పర్వం కొన'సాగుతోంది'

రాజ్యసభలో మాట్లాడారు. మరో ఐదు రోజుల్లో శీతాకాల సమావేశాలు ముగియబోతున్నాయి, కానీ సభలో దేని గురించి చర్చ జరగకుండా వాయిదాల పర్వం కొనసాగుతోందని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

సభా కార్యకలాపాలు సక్రమంగా జరగకపోవడం వల్ల ప్రజలు మనల్ని చూసి నవ్వుకుంటున్నారు. ఇది పార్లమెంటు ప్రతిష్ఠను దెబ్బతీస్తోంది. దయచేసి సభ సజావుగా జరిగేందుకు సహకరించండి. మరో ఐదు రోజులు మాత్రమే సమయం ఉంది. ముమ్మారు తలాక్, రఫేల్ ఒప్పందం వంటి కీలక అంశాల గురించి చర్చ జరగాల్సి ఉంది. కొన్ని తీర్మానాలను ఆమోదించేందుకు దయచేసి సహకరించండి అంటూ వెంకయ్యనాయుడు సభ్యులనుద్దేశించి అన్నారు. డిసెంబరు 11న ప్రారంభమైన శీతాకాల సమావేశాలు ఈనెల 8వ తేదీతో ముగియనున్నాయి. కావేరీ జలాల అంశం, రఫేల్ ఒప్పందాల గురించి కాంగ్రెస్, అన్నాడీఎంకే ఎంపీలు ఆందోళన చేయడంతో రాజ్యసభలో వాయిదాల పర్వం కొనసాగుతోంది. బుధవారం సభ ప్రారంభమైన కొద్దిసేపటికే కావేరీ నదీ జలాల విషయంలో న్యాయం చేయాలంటూ నినాదాలు చేస్తూ అన్నాడీఎంకే నేతలు నిరసనకు దిగారు. దీంతో సభ పలుమార్లు వాయిదా పడింది.

# దమ్ముంటే చర్చకు రండి

చెప్తున్నారు. మరోవైపు బీజేపీ మోసం చేసిందని అంటున్నారు. ఈ రెండింటికి లింక్ ఎలా కుదురుతుంది అని సూటిగా ప్రశ్నించారు. శ్వేతపత్రంలో ఉన్న నిజానిజాలు ప్రజలకు తెలియాల్సిన అవసరముందని అన్నారు. శ్వేతపత్రంలోని అంశాలు నిజాలే అయితే చర్చ పెట్టండి అని పునరుద్ఘాటించారు. చర్చలో తనది తప్పని తేలితే క్షమాపణ చెప్తానని పేర్కొన్నారు. ఏం అంశంపై అయినా తప్పులు మాట్లాడి చంద్రాబాబు దొరికిపోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల్ని ఇంకా మాయ చేయాలని చూస్తే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదమని హెచ్చరించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు.

అది మధ్యాహ్న భోజన పథకంలోని ఆహారమే..

అన్నా క్యాంటిన్ భోజనం మధ్యాహ్న భోజన పథకంలోనే తయారు చేస్తున్నారని ఆరోపించారు. అన్నా క్యాంటిన్ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు ఖర్చయితే.. యభై లక్షలుగా చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు వస్తున్నాయనే పోలవరం, అమరావతి నిర్మాణాల పేరుతో హడావుడి చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

# కిడ్నీ బాధితులకు రూ.10వేల పింఛను ఇస్తాం

బాధితులను ఆదుకోవడంలో టీడీపీ ప్రజాప్రతినిధులు వివక్షత చూపిస్తున్నారని జననేతకు చెప్పుకున్నారు.

వారి సమస్యలపై స్పందించిన వైఎస్ జగన్.. అధికారంలోకి రాగానే కిడ్నీ బాధితులకు పదివేల రూపాయల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు. కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. వంశధార మహేంద్రతనయ నుంచి మంచి నీటి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. వైఎస్ జగన్ హామీల పట్ల కిడ్నీ బాధితులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఇచ్ఛాపురం నియోజకవర్గంలోకి జగన్ పాదయాత్ర

ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకుని.. వారిలో భరోసా నింపేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర శ్రీకాకుళం జిల్లాలో దిగ్విజయంగా కొనసాగుతోంది. జననేత 336వ రోజు పాదయాత్ర ఇచ్ఛాపురం నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా జననేతకు ఇచ్ఛాపురం ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అడుగు ముందుకు పడనీయని అభిమానం, కాలు కదపనీయని అనురాగం, ప్రజా సమస్యలపై వినతులు, విజ్ఞప్తులతో జననేత పాదయాత్ర ముందుకు కదులుతోంది.

# సంచలనం కోసమే జగన్‌పై దాడి

తెలిపారు. వాస్తవానికి గతేడాది అక్టోబర్ 18నే దాడి చేయాలని శ్రీనివాస్ ప్రణాళిక రూపొందించినప్పటికీ అది సాధ్యం కాలేదని తెలిపారు.

దాడి జరిగిన రోజున నిందితుడు శ్రీనివాస్ కోడికత్తికి సాన పట్టించాడని, దీన్ని అతడి సహచరులు కూడా చూశారని చెప్పారు. దాడి జరిగిన రోజు పక్కా ప్రణాళికతో ఇంటి నుంచి శ్రీనివాస్ ఉదయం 4.55 గంటలకే బయల్దేరాడని చెప్పారు. ఉదయం 8 గంటలకు హేమలత, అమ్మాజీ అనే మహిళలకు ఫోన్ చేసి ఈ రోజు నన్ను టీవీలో చూస్తారు అని, అమ్మాజీతో ఒక సంచలనం చూస్తారు అని పలుమార్లు శ్రీనివాస్ చెప్పాడని సీపీ పేర్కొన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే మాదిరిగా నా వద్దకు కూడా పీఏ అపాయింట్‌మెంట్ తీసుకొని రావాలని ఆమెతో చెప్పాడని తెలిపారు. ఉదయం 9గంటల సమయంలో రెస్టారెంట్‌లో కూడా కోడికత్తికి సానపెట్టాడని తెలిపారు. రెండుసార్లు కోడికత్తిని స్టైరిలైజ్ చేశాడని, హైదరాబాద్ వెళ్లేందుకు విశాఖ విమానాశ్రయంలో వైకాపా నేత ధర్మశ్రీతో జగన్ మాట్లాడుతున్నప్పుడు శ్రీనివాస్ దాడి చేశాడని లడ్డా వెల్లడించారు. 2017 జనవరిలో జగన్‌తో ఉన్న ఫ్లెక్సీని తయారు చేయించాడని, అక్టోబర్ 18నే జగన్‌పై దాడి చేసేందుకు శ్రీనివాస్ ప్రణాళిక వేశాడని చెప్పారు. అయితే, అక్టోబర్ 17నే జగన్ హైదరాబాద్ వెళ్లడంతో అది సాధ్యపడలేదని లడ్డా వెల్లడించారు. జాతీయ భద్రతా అంశాలు ఉంటేనే ఈ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తుందని, శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని గంటల్లోనే వివరాలు చెప్పాల్సి వచ్చిందని స్పష్టంచేశారు. జగన్‌పై విష ప్రయోగం చేయాలనే ఉద్దేశం నిందితుడికి లేదనే విషయం విచారణలో వెల్లడైందని సీపీ తెలిపారు. తనపై దాడి ఘటనపై జగన్ ఇప్పటికీ ఎలాంటి ఫిర్యాదు చేయలేదన్నారు. హైకోర్టు తాము చెప్పేదాకా ఛార్జిషీట్ దాఖలు చేయవద్దని చెప్పిందని ఈ సందర్భంగా సీపీ మీడియాకు వివరించారు.

# విశాఖలో జరుగుతున్న డ్వాక్రా బజార్ సన్నివేశాలు







## 9న కాపు కళ్యాణమండపానికి శంకుస్థాపన

### పలువురు ప్రముఖులు హాజరు



విశాఖపట్నం: గోపాలపట్నం శ్రీకృష్ణదేవరాయ కాపు, తెలగ, బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9న కాపు కళ్యాణ మండ పానికి శంకుస్థాపన చేయనున్నారు. 66, 67, 68 వార్డులకు సంబం ధించి గోపాలపట్నం, పద్మనాభ నగర్‌లో ఈ కళ్యాణ మండపం ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికను సంఘం ప్రతినిధులు బుధవారం ఉదయం రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావును కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ అందరికీ ఉపయోగపడే విధంగా ఈ కళ్యాణ మండపం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు.

ఇది ఇలా వుండగా ప్రభుత్వ విప్ గణబాబు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించనుండగా గౌరవ అతిథులుగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పంచకర్ల రమేష్ బాబులు హాజరు కానున్నారు. కావున ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శ్రీకృష్ణదేవరాయ కెటిబి సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు కోరారు.

మంత్రి గంటాను కలిసిన వారిలో సంఘం నేతలు కంపర సత్తిబాబు, మెడిది రాజశేఖర్, నాగరాజు తదితరులు వున్నారు.

## అనకాపల్లిలో ప్రారంభమైన జన్మభూమి



అనకాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జన్మభూమి కార్యక్రమం బుధవారం అనకాపల్లి మండలంలో ప్రారంభమైంది. రేబాక, కోడూరు, శంకరం గ్రామాల్లో అలాగే పట్టణంలో 1, 2, 3, 4, 5, 33, 34 వార్డులలో జన్మభూమి మా ఊరి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఎమ్మెల్యే పీలా గోవింద సత్య నారా యణ హాజరై మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాలుగున్నరేళ్లలో చేపట్టిన సంక్షేమ కార్య క్రమాలను వివరించారు. భవిష్యత్‌లో తెలుగు దేశంపార్టీకి అండగా నిలవాలని పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబును తిరిగి గెలిపిం చాలని ఈసందర్భంగా విజ్ఞప్తి చేసారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందని ఈసందర్భంగా ప్రకటించారు. అనంతరం సంక్షేమ కార్యక్రమాలకు చెందిన ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జీవిఎంసీ జోనల్ కమీషనర్ రాము, అన్ని శాఖ అధికారులు తెలుగుదేశంపార్టీ నాయకులు డాక్టర్ సత్యవతి, కాంగ్రేగుల నారాయణరావు, మళ్ల సురేంద్ర, మాజీ వైస్ చైర్మన్ పలక సత్యనారాయణ పాల్గొన్నారు.

## రూ.5 కోట్లతో గైరంపేట-వడ్డిప రహదారి పనులు

రోలుగుంట : మండలంలో గైరంపేట నుంచి వడ్డిప రహదారికి మంజూరైన రూ.5 కోట్ల నిధులతో పనులు ప్రారంభమయ్యాయి. దీర్ఘ కాలంగా అధ్వాన్నంగా ఉన్న ఈ రహదారిలో రాకపోకలకు వాహన చోదకులు నానా ఇక్కట్లు పడుతున్నారు. ఈ సమస్యను అప్పటి మండల ప్రత్యేకాధికారి ఎం.ఆనందరావు జిల్లా కలెక్టర్ దృష్టికి నివేదించారు. ఇటీవలే ఈ రోడ్డుకు సంబంధించి రూ.5 కోట్ల ఎంపి నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు రహదారి పనులు ప్రారంభించారు. అధికారులు రోడ్డు పనులను ఎప్పటికప్పుడు పరిశీలించి నాణ్యతపై రాజీపడకుండా రోడ్డు పనులు పూర్తయ్యేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## గ్రామంలో ఏసీపీ




భీమునిపట్నం : స్థానిక ఆంధ్రచైతన్య పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగింది, ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షులు కంటు భుక్త రామానాయుడు మాట్లాడుతూ ఎ,సి.పి. పార్టీ చే పెట్టబోయే గ్రామం లో ఎ.సి.పి.అనే కార్యక్రమం త్వరలో చేపెట్ట బోతున్నామని అ గ్రామంలో బస చేసి గ్రామస్తులతో మాట్లాడి వారికి యొక్క సమస్యలను తెలుసుకొని పరిస్కారం చేస్తామని అన్నారు.అలాగే అ గ్రామం లో ఏ.సి.పి.సభ్యత్వం లను నమోదు చేస్తామని అలాగే ఒక గ్రామం పూర్తి అయ్యాక వేరే గ్రామం కు వెళ్తామని యన అన్నారు.ఈ కార్యక్రమం లో పార్టీ కోసాదికారి పి.విజయ, భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ కె.సునీత,కె.లావణ్య ,స్వరూప్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల పురిటి గడ్డకు ప్రజలే సహకరించాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ



చోడవరం : పోరాటాల పురిటి గడ్డకు విరాళాలు ఇచ్చి ప్రజలు సహకరించాలని సి.పి.ఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ కోరారు. భారత కమ్యూనిష్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో చోడవరంలో బుధవారం నిర్వహించిన విరాళాల సేకరణ కార్యక్రమంలో బాలేపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బాలేపల్లి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల రక్షణకు ప్రజా పోరాటాలే ఊపిరిగా చేసుకున్న భారత కమ్యూనిష్టు పార్టీకు శ్రమైక జీవుల సహకారం ఎంతో అవసరమన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యమే లక్ష్యంగా ఆవిర్భావం నుండి అనేక పోరాటాలు చేసిన ఘనత కమ్యూనిష్టు పార్టీదేనని తెలియజేసారు. "దున్నే వాడిదే భూమి" నినాదంతో జాగిర్దారీ విధానం నుండి అన్నదాతలు బయిట పడేందుకు చేసిన పోరాటాలు వీరోచితమని తెలిపారు. అలాగే జమిందారీ, బూర్జువా యాజమాన్యాల గుప్పెళ్ల నుండి కార్మికులను నిత్యం రక్షించేది కమ్యూనిష్టులే అని తెలియజేసారు. ఘన చరిత్ర కలిగిన మరి కమ్యూనిష్టు పార్టీను ప్రజలే రక్షించాలని కోరారు. చోడవరం కార్యదర్శి నేమాల హరి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసి కాంప్లెక్సు, ప్రధాన రహదారి, పలు అనుబంధ ప్రజా సంఘాలు, శ్రమజీవుల నుండి కొద్దిగా విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి కార్యదర్శి వేమాల కన్నబాబు, కె.కోటపాడు కార్యదర్శి వేచలపు వెంకటరమణ (కాసుబాబు), మాడుగుల కార్యదర్శి సీతా బెన్నంనాయుడు, చోడవరం పెయింటర్ల సంఘం అధ్యక్షుడు నేమాల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురంలో జన్మభూమి కార్యక్రమంలో

### పాల్గొన్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం : పద్మనాభం మండలం వెంకటాపురం గ్రామంలో బుధవారం జరిగిన జన్మభూమి-మా వూరు కార్యక్రమం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొని ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించారు. రంగోలీ పోటీల్లో భాగంగా నిర్వహించి ముగ్గుల పోటీలను కలెక్టర్ పరిశీలించారు.

వైద్య, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల స్టాళ్లను సందర్శించి రోగులకు అందజేస్తున్న వైద్య సేవలను, పిల్లలకు, గర్భిణీలకు, తల్లు లకు, బాలింతలకు పంపిణీ చేస్తున్న పోషకా హారంపై ఆరా తీశారు. రోగులు, లబ్ధిదారులతో ముచ్చటిస్తూ ఏ మేర ప్రభుత్వ పథకాలు అందు తున్నాయో ఆరా తీశారు. పశు సంవర్థక శాఖ స్టాళ్లను సందర్శించారు. పశువులకు అంద జేస్తున్న దాణా, గ్రాసంపై ఆరా తీశారు. చంద్రన్న సంక్రాంతి కానుకగా లబ్ధిదారులకు అంద జేస్తున్న కిట్లను పరిశీలించారు. కొంత మంది లబ్ధిదారులకు కిట్లను అందజేశారు. ప్రజల నుండి వినతులను స్వీకరించి, స్థానిక సమస్యను సాధ్యమైనంత మేరకు వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు అండగా వైసీపీ

### - నేడు జివియంసి వద్ద ధర్నా

### - అగ్రిగోల్డ్ బాధితులకు హరేష్ పిలుపు



పరవాడ: వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మరియు పెందుర్తి నియోజక వర్గ సమ న్వయకర్త అన్నపురెడ్డి అధీప్ రాజ్ సూచన మేరకు ఉత్తరాంధ్ర అగ్రిగోల్డ్ బాధి తుల బాసట కమిటీ కో ఆర్డినేటర్ లేళ్ళ అప్పిరెడ్డి ఆధ్వ ర్యంలో అగ్రిగోల్డ్ బాధితులకు అండగా నిలవాలని వారిలో మనో ధైర్యం నింపాలని నేడు ఉద యం 10 గంటలకు విశాఖ జివియంసి వద్ద ధర్నా జరుగు తుందని పెందుర్తి నియోజకవర్గ అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ ఇంచార్జి పైలహరేష్ అన్నారు.

ఈ ధర్నాకు పెందుర్తి, సబ్బ వరం, పరవాడ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొని ఈ ధదర్నాను జయ ప్రదం చేయాలని ఆయన కోరారు.

## 23వ రోజుకు చేరిన దీక్షలు



అనకాపల్లి : అనకాపల్లి మండలం టి. వెంకు పాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు బుధవారం నాటికి 23 వ రోజుకు చేరుకున్నాయి. ఇన్ని రోజులుగా జరుగుతున్న ఆందోళనను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని ఈ సందర్భంగా సీతారాం ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకూ జనసేన ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, గల్లా వినోద్, సురభి హరీష్, పాము పైడిరాజు, జగదీష్, ఐ. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నేటితో మగియనున్న డ్వాక్రా బజార్

### అందుబాటులో ఆహార, అలంకరణ, వస్త్ర, హస్తకళా వస్తువులు

### నాణ్యమైన, వైవిధ్యత కలిగిన వస్తువులకు చిరునామా సరస్



ఆంధ్ర విశ్వకళాపరిషత్‌: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానం వేదికగా నిర్వహిస్తున్న అఖిల భారత డ్వాక్రా బజార్ నేటితో ముగియనుంది. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వస్తువులను కొనుగోలు చేయడానికి నగరవాసులు అమితాసక్తి చూపుతున్నారు. నాణ్యమైన ,వైవిధ్యత కలిగిన వస్తువులకు చిరునామాగా సరస్ నిలుస్తోంది. స్వయం సహాయక బృందాల సభ్యులు తయారు చేసిన వస్తువులు, ఉత్పత్తుల విక్రయాలు ఆశాజనకంగా ఉన్నాయి. నాణ్యమైన ఉత్పత్తులు సరసమైన ధరలకు లభించడంతో పాటు, వైవిధ్యత కలిగి ఉండటంలో పెద్ద సంఖ్యలో నగర ప్రజలు కొనుగోలు చేస్తున్నారు.

***అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు......***

చిన్నారులతో కలసి గడపడానికి ప్రతీరోజు సాయంత్రం ప్రత్యేక వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇంటిల్లిపాది విచ్చేసి ఆనందంగా గడిపే వేదికగా ఇది నిలుస్తుంది.

బుధవారం సాయంత్రం లాఫర్ ఫన్ క్లబ్ హాస్య నాటికలు, రవిశంకర్ మ్యాజిక్ షో, జనార్ధన్, జానకీల గానాలాపన, శాస్త్రీయ, జానపద నృత్యాలు అలరించాయి. సాంస్కృతిక వేదికపై నిత్యం జరుగుతున్న కార్యక్రమాలను తిలకించడానికి పెద్దసంఖ్యలో నగర వాసులు విచ్చేస్తున్నారు. స్వయం సహాయ బృందాల సభ్యులు తయారు చేసిన ఆహార, అలంకరణ, వస్త్ర, హస్తకళారూపాలను ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారు. మహిళా స్వావలంబనకు ప్రతీకగా సరస్ ఎగ్జిబిషన్ నిలుస్తోంది. రాష్ట్రంనుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి ఉత్పత్తులు ఇక్కడ కొలువుతీరాయి. మహిళల మనసులు దోచే వస్త్రాల నుంచి, అలంకరణ, గృహాలంకరణ వస్తువులు, ఆహార పదార్థాలు, పచ్చళ్లు ఇక్కడ అధికంగా విక్రయాలు జరుపుకుంటున్నాయి. కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు కళాకారులు నైపుణ్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయి.

***కళా వైభవం.....***

హర్యానా, తెలంగాణాకు చెందిన లెదర్ బ్యాగులు, జూట్ బ్యాగులు, జార్ఖండ్ దుస్తులు, చిత్తూరుకు చెందిన వేపచెక్క బొమ్మలు, కేరళ కొబ్బరి నూనెలు, అరటి చిప్స్, హల్వా, సుగంధ ద్రవ్యాలు, మహారాష్ట్ర నుంచి తెచ్చిన మహిళల దుస్తులు, కాశ్మీర్ చీరలు, షాల్స్, డ్రస్ మెటీరియల్స్, ఉత్తరప్రదేశ్ చొక్కాలు, ఒరిస్సా లేస్ కళారూపాలు, మేఘాలయ చొక్కాలు, కుర్తాలు, మధ్యప్రదేశ్ చిత్రకారుని వాటర్ పెయింటింగ్స్, ఛత్తీస్‌ఘడ్ బొమ్మలు, చెక్కవస్తువులు, వెస్ట్ బెంగాల్ కళాకారుల కాగితం పుష్పాలు, అస్సాం కాటన్, సిల్క్ చీరలు, డిల్లీ ఆభరణాలు, ఒరిస్సా కర్రవస్తువులు, కళారూపాలు , కేరళ వెదురు రూపాలు, అస్సాం వెదురు వస్తువులు, గోల్డెన్‌గ్రాస్‌తో చేసిన వస్తువులు, ఉడెన్ గ్రాస్‌తో తయారు చేసిన వస్తువులు, గడ్డితో తయారు చేసిన పర్సులు తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నాయి.

***ఆదరణ అపారం....***

దేశం నలుమూలల నుంచి 450 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు దీనిలో పాల్గొంటున్నారు. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పోవర్టీ (సెర్ప్) ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది.





## జన్మభూమి నిర్వహణలో నర్సీపట్నం ప్రథమం

### - ఐసిడిఎస్ స్టాళ్లను సందర్శించి బాల సంజీవని పంపిణీ

### - అర్హులందరికి పథకాలు అందజేస్తాం

### - ఎంపీపీ సుకల రమణమ్మ



బాలసంజీవని పంపిణీ చేస్తున్న ఆర్డీవో, ఎంపిపి, సిడిపిఒ

నర్సీపట్నం : నర్సీపట్నం డివిజన్‌లోనే ప్రభుత్వ కార్య క్రమాల్లో నర్సీపట్నం మందం జలో ఉందని ఆర్డీవో విశ్వేశ్వ రరావు అన్నారు. అమలా పురంలో జరిగిన జన్మభూమి కార్యక్రమం దిగి ్వజయంగా నడిపించడంలో మండల ప్రత్యేకాధికారి బివి.రమణ, ఎంపిపి సుకల రమణమ్మ, ఎంపిడిఒ జయ మాధవి, తహశీల్దార్ వివి. రమణ ఇతర అధికారుల కృషి అభినంద నీయమన్నారు. అనంతరం నాలుగేళు ్లగా రేషన్ కార్డు లేని బాధితురాలి నుండి దరఖాస్తు స్వీకరించారు. అర్హులుగా ఉండి పింఛన్ రాని మరికొంత మంది నుండి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం పాఠశాల, ఐసిడిఎస్, వైద్యఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ స్టాళ్లను పరిశీలించారు. అమలాపురం-1 అంగన్వాడీ కేంద్రం శిథిలా వస్థలో ఉన్నందున మార్చాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ప్రారంభ ఉపన్యాసం ఎంపిపి సుకల రమణమ్మ చేశారు. మంత్రి అయ్యన్నపాత్రుడు చేసిన అభివృద్ధిని ఆమె కొనియాడారు. భవిష్యత్‌లో మరెన్ని అభివృద్ధి పనులు జరగాలంటే అయ్యన్నను ఎన్నుకోవడమే ఆధారమన్నారు. అనంతరం సిడిపిఒ శ్రీకళ ఆధ్వర్యంలో పలువురికి అన్న ప్రసరణలు, బాలామృతం, బాలసంజీవని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ జికెఎస్.నాయుడు, ఏఎస్ఒ మీనాకుమారి, పిఆర్‌జెఇ అలేఖ్య, ఆర్ డబ్ల్యూఎస్ జెఇ మల్లీశ్వరి, ఐకెపి ఏపిఎం సత్తిబాబు, రూరల్ ఎస్సై టి.శ్రీను, ఇతర మండల అధికారులు, అంగన్వాడీ కార్య కర్తలు పాల్గొన్నారు. అదే విధంగా మున్సి పాలిటీలో 1, 2, 3, 4 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసి పాత్రుడు, కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఆర్డీవో విశ్వేశ్వరరావు

# విజయభాను

## సంపాదకీయం

### ఆహార పరిశ్రమ

తెలంగాణ రాష్ట్రం సమగ్ర శాస్త్రీయ వ్యవసాయ విధానంతో క్షేత్రస్థాయిలో మరో చారిత్రక సన్నివేశానికి సమాయత్తమవుతున్నది. ఆహార పరిశ్రమ, పంట కాలనీల ద్వారా వ్యవసాయాన్ని జీవికకు భరోసా ఇచ్చే రంగంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచిస్తున్నారు. ఈ దిశగా సమగ్ర అధ్యయనం చేయాలని కూడా అధికారులను ఆదేశించారు. సమర్థవంతమైన, శాస్త్రీయమైన పద్ధతిలో పంటల సాగు, పంపిణీ విధానం దేశంలోనే కాదు, ప్రపంచంలో ఎక్కడున్నా అధ్యయనం చేయాలని, ఆచరించాలని కోరటం గమనార్హం. అత్యధిక శాతం ప్రజలు ఇప్పటికీ వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్న ఈ సమాజంలో తమ పంటకు కనీస మద్దతు ధర దక్కటం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. మొదటిసారి అధికారానికి వచ్చిన వెంటనే రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విత్తనాలు, ఎరువులు, విద్యుత్ అందేలా చర్య లు తీసుకున్న కేసీఆర్ రైతులను ఆదుకోవడానికి అనేక వినూత్న పథకాలను ప్రవేశపెట్టారు. నీటి వసతి కల్పించేందుకు అనేక ప్రాజెక్టులను అతి వేగంగా పూర్తి చేస్తున్నారు. మరోవైపు వ్యవసాయాన్ని గిట్టుబాటుగా మార్చడానికి సమగ్ర వ్యూహానికి రూపకల్పన చేశారు. ఈ సమగ్ర వ్యూహంలో భాగమే తాజాగా ఆహార పరిశ్రమ, పంట కాలనీల విధానాలు అమలు చేయడం. వ్యవసాయాధారిత సమాజంగా ఉన్న దేశంలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో కనీ స శాస్త్రీయ విధానాలు అమలు, ఆచరణలో లేకపోవటం విషాదం. మానవవికాస అభివ ృద్ధి చరిత్రలో వ్యవసాయరంగంలో ఉన్నంత అరాచకం, అశాస్త్రీయం ఏరంగంలోనూ కనపడదు. సబ్బు మొదలు అగ్గిపెట్టె దాకా ఉత్పత్తిదారుడు ప్రతి చిన్న వస్తువును కొనుగోలుదారులను గుర్తించి వారి లక్ష్యంగా ఉత్పత్తి చేస్తాడు. మార్కెట్లో లాభసాటిగా అమ్ముకుంటాడు. కానీ సమస్త మానవాళి మనుగడకు మూల కారణమైన వ్యవసాయ ఉత్పత్తులు మాత్రం సామాజిక అవసరాలకు అనుగుణంగా ఉండవు. తరతరాలుగా భూమిని నమ్ముకొని బతికే రైతు గాలి వాటంగా పంటలు పండిస్తాడు. ఒక పంటకు ధర ఉన్నదని పంట వేస్తే, పంట చేతికొచ్చే సరికి పరిస్థితి తలకిందులైపోతుంది. దీంతో పంట ను అమ్ముకోలేక పంట చేన్లను పశువులకు మేత గా చేసే పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఏ నేల లో ఏ పంట వేయాలో, ఎప్పుడు వేయాలో చెప్పే బాధ్యతాయుత వ్యవస్థను నెలకొల్పి చిత్తశుద్ధితో అమలు చేసిన పాలక ప్రభుత్వాలు ఈ దేశంలో లేవు. దీంతో తరతరాలుగా భూమిని నమ్ముకొని బతికే రైతు గాలివాటంగా పంటలు పండించే దుస్థితి ఉన్నది. పండించిన పంటకు కనీస ధర రాక రోడ్లపై, చెత్తకుప్పల్లో టమాటా లు, ఉల్లిగడ్డలు మొదలు కూరగాయలు, ఆకు కూరలు పారబోసిన వైనం ఉంటున్నది. అలాగే పాలకు కూడా కనీస మద్దతు ధర దక్కటం లేదని రోడ్లపై వేలాది లీటర్ల పాలను రోడ్లపై పారబోసిన పాడి రైతుల దీనగాథ ఎరిగిందే. రైతు పరిస్థితి అమ్మబోతే అడివి, కొనబోతే కొరివి అన్న చందంగా తయారైంది. దీనికంతటికీ కారణం ప్రభుత్వాల బాధ్యతారాహిత్యమని ప్రధానంగా చెప్పుకోక తప్పదు. ఆహారశుద్ధి పరిశ్రమ ద్వారా రైతాంగం మాత్రమే కాదు, మొత్తంగా ప్రజానీకానికంతా ఎంతో మేలు జరుగుతుంది. రైతు పండించిన పంట ఏదైనా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు మొద లు పండ్ల తోటల ఉత్పత్తులను నిల్వ చేసుకునే శీతల గిడ్డంగులతో పాటు, అనేక పద్ధతులు అందుబాటులోకి వస్తాయి. అలాగే ప్రాసెస్ చేయటం ద్వారా పండ్లు, పంట ఉత్పత్తులు ఏవైనా చాలాకాలం నిల్వ చేసుకోవచ్చు. స్థల, కాలాలకు అతీతంగా అన్నిరకాల పండ్లు, పంట ఉత్పత్తులను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడవచ్చు. సరియైన ధరలు అందుబాటులోకి వచ్చినప్పుడే మార్కెట్లో అమ్ముకోవచ్చు. తాజా రుచులు, సువాసనలు ఉండే విధంగా ఆ ఉత్పత్తులకు బ్రాండ్ నేమ్ సాధించి విదేశాలకు ఎగుమతి చేసి ఎక్కువ లాభాలు ఆర్జించవ చ్చు. దీంతోపాటు ప్రభుత్వం ఆలోచిస్తున్న పంట కాలనీల విధానం మరింత ఉన్నతమైనది, శాస్త్రీయమైనది. నేలకు తగ్గ పంటలు వేయటంతో పాటు, ప్రజల అవసరాలకు తగ్గ విధంగా పంటలు ఏవి ఎంత శాతం భూముల్లో పండించాలో పంట కాలనీల విధానం ద్వారా ఆచరణలోకి వస్తుంది. దీంతో రైతు పండించిన పంట అమ్ముడుపోదు, గిట్టుబాటు ధర అందదు అనే సమస్యే ఉత్పన్నం కాదు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా సాగుభూమిలో ఏ పంట ఎంత శాతమనే శాస్త్రీయ అంచనాతో పండించటంతో ప్రజావసరాలు తీరుతాయి. ప్రజావసరాలకు, పంట ఉత్పత్తులకు సమ న్వయం ఉండటం కారణంగా స్థూలంగా వ్యవసాయరంగంలోని సంక్షోభం కను మరుగు అవుతుంది. ఇలాంటి శాస్త్రీయ పద్ధతుల అమలు ద్వారా ఆహారభద్రత సమస్య కూడా పరిష్కారం అవుతుంది.

# కూడులేని లోకం ...గుండెలోతు తాపం





విజయనగరం : అస్థిమూల పంజరాలు... ఆర్తారావ మందిరాలుగా రోడ్డుప్రక్కన బిక్కచచ్చి పడున్నారు వారు. ఎముకల గూడు లాంటి చిన్న పాకల్లో...విరిగిన గొడుగులాంటి శరీరాలతో... నేడో..రేపో అని చావు కోసం ఎదురుచూస్తున్నారు. చలిలో... బిక్కచిచ్చి పోతున్నారు. ఆసరా లేదు...వాసరా లేదు. పలక రించేవారు లేరు. అందులో ఒకరు.... ఛత్తీస్‌గడ్ రాష్ట్రం నుంచి 15 ఏళ్ళ క్రితం నా అన్న వాళ్ళు బలవంతంగా రాయపూర్ బండి ఎక్కిస్తే...ఎటోపోవాలో తెలయక రైల్వేవారి దయా దాక్షిణ్యాలతో... విజయనగరం వచ్చాడు. అప్పుడు నగరంలో పెద్దచెరువు ఒడ్డున స్టేట్ బ్యాంకు ఇండియా మొయిన్ బ్రాంచ్ ప్రక్కన ఒక కరెంట్ ట్రాన్స్‌పార్మ్ ఉంది. అదే తనకు నివాసంగా పగలంతా ఎక్కడో తిరిగి రాత్రి అక్కడ కూలబడేవాడు. ఎవ్వరీ ఏదీ ఆశించిన అతన్ని చూసి ఎవరైనా ఇసే్తతినేవాడు. పేరు అప్పలస్వామి. ఒకసారి బలిజిపేట అంటాడు..మరోసారి రాయపూర్ అంటాడు ఇంకా కోలుకోలేదు. ఇంటి పేరు చెప్పలేక పోయాడు.

కూటి కోసం..కూడు కోసం పట్నం మధ్యలో బయలుపడిన ఆ దేమానికి ఏ అచ్ఛాదనా లేదు. అలా గడిచిన కాలంతో ఉంటుండంగా నాలుగురోజుల క్రితం గుర్తు తెలియన వాహనం ఢీ కొంది. అంతే కాలు దెబ్బలతో దారంతా రక్తమేక్మ అలా నెట్టుకుంటూ చిన్న గుడ్డ కట్టు కున్నాడు. నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడు తున్నాడు. ఈ దృశ్యం స్థానిక ఏ.టి.కె. సంస్థ అధ్యక్షులు డా.ఖలీలుల్లా షరీఫ్ కంట పడింది. రాత్రి 11 గంటలకు అక్కడకు చేరుకుని మందులు ఇచ్చి ఉదయం ఆసు పత్రికి తీసుకెళతామని తిండిపెట్టి వచ్చారు. బుధవారం అక్కడకు చేరుకుని వాడిని సపర్యలు చేసి జుత్త తీయించి..స్వస్థత చేకూర్చి వైద్యుల దగ్గరకు తీసుకెళ్ళి తనిఖీ చేయించారు.

కేవలం తిండిలేకా..చిక్కి శల్యమై య్యాడని తెలిపారు. దాంతో తాను నిర్వహిస్తున్న "వెలుగు" వృద్ధాశ్రమానికి తీసుకువచ్చాడు. ఇక అక్కడే తనని చూసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఎం.విజయ భాస్కర్ . రాము, జయరాజ్ డాక్టర్ వినీత్, ఆది, సంపత్ ఈశ్వర్ రాజు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక సేవా శిబిరం

నర్సీపట్నం : నర్సీపట్నం ఏబిఎం జూనియర్, డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్ యూనిట్స్-1 సంయుక్తంగా ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం ముగింపు కార్య క్రమం బుధవారం నర్సీపట్నం మండలం శివారు గ్రామాలైన శీతయ్యపాలెం, బుచ్చన్నపాలెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ ఎ.గిరిబాబు పాల్గొని విద్యార్థులు సేవా దృక్పదం అలవర్చు కోవాలని, ఆదాయంలో కొంత భాగం సమాజ సేవకు వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంనకు నర్సీపట్నం ప్రముఖ దంత వైద్యులు బొంతు జగదీసుబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృథా చేయరాద న్నారు. స్పష్టమైన ప్లానింగ్‌తో భవిష్యత్‌లో లక్ష్యాలు చేరుకోవాలని వివరించారు. సీనియర్ కెమిస్ట్రి లెక్చరర్ ఎవి.రమణాచారి విద్యార్థులకు పోటీ ఎక్కువగా ఉందని, తదనుగుణంగా సామర్థ్యాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్.రామకృష్ణ, పి.సత్యనారాయణ పాల్గొన్నారు.



ఎన్ఎస్ఎస్ ముగింపు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

# జగనన్న సభను విజయవతం చేయండి



భీమునిపట్నం : సంగివలస వై కా పా కార్యాలయం లో భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త అక్కర మాని విజయనిర్మల మాట్లాడుతూ ఇచ్ఛాపురం లో ప్రజా సంకల్ప యాత్ర జగనన్న ఆఖరి బహిరంగ సభకు అందరు వెళ్లి సభ ను విజయవంతం చేయాలని కోరారు. లక్ష్మివారం నుండి రోజుకి రెండు గ్రామాల్లో బైక్ ర్యాలీలు ,చేస్తూ జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు కోసం వివరించి వాడ వాడలా, గడప గడపకు వెళ్లి తెలుగు దేశం ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ప్రజలకు తెలియ పరుస్తూ..నిన్ను నమ్మం బాబు..అంటూ. ప్లే కార్డులుతో నిరసన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేపట్టా లని. అలాగే జన్మభూమి కమిటీలు వల్ల ప్రజలకు ఒరిగింది ఏమి లేదన్నారు .జన్మభూమి కమిటీలు సభ్యులు, తెలుగుదేశం నాయకులు బాగుపడ్డా రన్నారని. జన్మభూమి సమావేశం లకు ప్రజాదరణ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్య క్షులు,, అక్కర మాని వెంకటరావు,, బంక సత్యం,, కె.రాంబాబు, లోడగల రామ్మోహన్ రావు, జగ్గుపల్లి ప్రసాద్, జీరు వెంకటరెడ్డి,, జీరు సుజాత ,జి.వి.రమణ,నమ్మి వెంకటరావు,దువ్వి వాసు, తదితర నాయకులు పాల్గొన్నారు..

# భీమిలీలో జన్మభూమి ప్రారంభం

భీమునిపట్నం : బుధవారం స్థానిక పాత బస్ స్టాండ్ వద్ద ఆరోవిడత జన్మభూమి కార్యక్రమం భీమిలి జోనల్ కమీషనర్ పి.దుర్గాప్రసాద్ ఆద్వర్యంలో జరిగింది. జోనల్ కమిషనర్ దుర్గాప్రసాద్ భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షులు గంటా. నూకరాజు లు జ్యోతి ప్రజ్వలన చేశారు. టి.పి.ఆర్.ఓ.శ్రీనివాసరావు ప్రతిజ్ఞ చదవగా అధికారులు నాయుకులు ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అమలు పరిచే సంక్షేమ పథకాలు ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. అంతే కాకుండా ఈ జన్మభూమి కార్యక్రమంలో రేషన్ కార్డులు,పించన్లు, ఇళ్లు లేనివారు దరఖాస్తులు పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తగరపు వలస డివిజన్ టిడిపి అధ్యక్షులు కొప్పల రమేష్, అధికారులు, జోనల్ కార్యాలయం



ఎ.సి.పి.హరిబాబు, ఎ.ఇ లు, డి.ఇ లు, టీడీపీ నాయకులు రవ్వ వెంకటరావు, కాసరపు నాగరాజు,భీమా మిత్రా పోతిన వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### కిటికీలు తెరుద్దాం!

కాలం కేలండర్లో ఓ పేజీ చిరిగిపోయింది
కాలపుష్పంలోంచి ఓ దళం రాలిపోయింది.
కాల భ్రమణంలో... ఓ అడుగు కలిసిపోయింది... కనుమరుగైపోయింది.
కాలం ఉరుకుతోంది...
ఉరకలు వేస్తోంది!
ఉత్సాహం ఊయలలూగుతోంది...
ఉర్రూతలూగుతోంది!!
కొత్త గాలులు వీస్తున్నాయ్!
కొంగొత్త ఆశలు పూస్తున్నాయ్!!
మమతల పూవులు మదిమదిన విరుస్తున్నాయ్.
అమృతం జల్లులు హృది హృదిన కురుస్తున్నాయ్!
తూరుపు గట్టున వెలుతురు పిట్టలు
అణువణువునా.. వెలుగుల గుట్టలు.
చిమ్మ చీకట్లను తరుముతోంది ఉషోదయం!
ప్రతి ముంగిట నిలుస్తోంది శుభోదయం!!
కొత్త గాలులు వీస్తున్నాయ్...
కొంగొత్త ఆశలు పూస్తున్నాయ్!!
కిటికీలు తెరుద్దాం!
పరదాలు పరుద్దాం!!



...కవితా రచన
'బహుముఖ ప్రజ్ఞా ప్రపూర్ణ
రమాప్రసాద్ ఆదిభట్ల
సెల్ నెం : 9348006669

## పంచాంగం

మాసం : మార్గశిర; తిథి : బ॥ త్రయోదశి రా.తె.3.33; అనూరాధ మ.12.23; వ.సా.06-13ల 07-53

గురువారం 03 -01 -2019

**మేషం** : బంధువులను కలుసుకుంటారు. రావలసిన ధనం వసూలు విషయంలో శ్రమాధిక్యత, ప్రయాసలెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి. **వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కో వలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి. **మిథునం** :స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు. **కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసు కుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి. **సింహం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. **కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు. **తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది. **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమావేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. **ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం. **మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు. **కుంభం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగస్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయులు లకు పనిభారం అధికమవుతుంది. **మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టుబడులకు అనుకూలం. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

# బాబాను దర్శించిన యోగులు



శ్రీ ప్రహ్లాద స్వామి

అప్పుడప్పుడు ప్రహ్లాదస్వామి బాబా వారి వలె విభూతి ఇచ్చేవారు. ఆ ఇస్తున్నది బాబాయే అని వారు చెప్పేవారు. ఆ విభూతి ప్రత్యేకమైన పరిమళంతో, చక్కని రుచితో ఆహ్లాదం కలిగించేదికూడా. ఒకసారి వచ్చిన భక్తులకు పంచిపెట్టే ప్రసాదం అయిపోతే ఆ మహానుభావుడు మెల్లగా తన గెడ్డం సవరించుకున్నారు. అంతే, ఆయన చేతినిండా పటికబెల్లం అచ్చులు వచ్చాయి. వాటిని 50, 60మంది భక్తులకు ప్రసాదంగా పంచిపెట్టడం జరిగింది. ప్రహ్లాదస్వామి చుట్టూ వాతావరణం నిశ్శబ్దంగా, పవిత్రంగా ఆధ్యాత్మికత వెల్లివిరుస్తూ ఉండేది. ఆయన ఎంతో ప్రేమ, దయ నిండిన హృదయంతో వచ్చిన భక్తుల్ని ఆశీర్వదిస్తూ ఉండేవారు. ఆయన పండరి వెళ్ళినప్పుడు ఆయన ఎట్టఎదుట పాండురంగడు ప్రత్యక్షం కాగా ప్రహ్లాదస్వామి భక్తిపారవశ్యంతో ఆయనను కౌగిలించుకున్నారు. అదేక్షణంలో పాండురంగ విఠలుడు, ప్రహ్లాదస్వామి ఇద్దరూ అదృశ్యులయ్యారు. కొంత సేపటి తరువాత సమయం అయిపోయిందని అర్చకులు తలు పులు మూసివేస్తే, మూసిన తలుపులలోనుంచి ప్రహ్లాద స్వామి బయటకు వచ్చారు. పండరీపురంలో విఠలాలయంలో ఏకాదశీ వ్రతాలు జరుగు తుంటాయి. కొమరగిరిపట్నంలో కూడా ప్రహ్లాద స్వామి ఏకాదశీ వ్రతాలు జరుపుతుంటారు. వారు పాండురంగని అవతారం అని ఇప్పటికీ భక్తులు విశ్వసిస్తూ ఉంటారు. ఆ ప్రదేశం తోటల్లో ఉన్న 'పండరి' అని భావించి భక్తులు వవీరిని 'తోట్ల పండరిబాబా' అని కూడా పిలుస్తారు. ఒకసారి హరిద్వార్ నుంచి ఒక యోగి వచ్చి ప్రహ్లాదస్వామితో నవ్వుతూ స్వామీ! 'ఇక్కడ జీవులకు ధారపోయుబడును' అని ఒక బోర్డు పెడితే బాగుంటుంది. ఆశ్రమంలో -అన్నారు. అంటే జీవులకు వారి పుణ్యమునకు తగిన జన్మ ప్రసాదించబడును అనే అర్థంలో వారు ఆ మాట అన్నారు. అప్పుడు ప్రహ్లాదస్వామి ' అందరికీ అలా చేయటానికి నీ తపశ్శక్తి, నా తపశ్శక్తి సరిపోతుందా?' అన్నారు ఆర్థోక్తిగా.

ఈ సిద్ధ పురుషుడు ఒకసారి యాత్రలకు వెళ్ళినప్పుడు దిగువ కావేరీలో స్నానం చేద్దామని వెళితే అక్కడ ఇసుకే తప్ప నీరు కనిపించలేదు. అప్పుడు ఒకాయన మీరు స్నానం చేయటానికి దిగండి. నీళ్ళు అవే వస్తాయి అన్నారు. ప్రహ్లాదస్వామి క్రిందకు దిగగానే కావేరీనది జలజలా ప్రవహిస్తూ వచ్చింది. వీరు స్నానం చేసి ఒడ్డుకు రాగానే మళ్ళీ నీళ్ళు కనబడలేదు.

వీరు కాశీ వెళ్ళినప్పుడు అక్కడ ఉండే పండాలలో ప్రధాన పండా భార్య గొంతు దగ్గర పెద్ద కేన్సర్ పుండుతో బాధపడుతూ చివరి ఘడియలలో ఉంది. ఆమెను త్వరలోనే గంగలో వదలటానికి అతడు నిశ్చయించుకున్నాడు. ఆ సమయంలో ప్రహ్లాదస్వామి అక్కడకు వెళ్ళగా వారి బాధ చూసి స్వామి ఆర్ద్ర హృదయులై 'సాయంత్రం ఆంధ్ర ఆశ్రమానికి రండి, భజనలో కూర్చుం దురుగాని' అన్నారు. వారు ఆమెను భజనకు తీసుకువచ్చారు. ఆ భజనలో ప్రహ్లాదస్వామి పరవశంతో నాట్యం చేస్తూ తన కాలితో

## సంకీర్తన

ఆమె గొంతు దగ్గర తన్నారు. ఆ పుండు ఊడిపడిపోయింది. ఆమె ఆరోగ్యవంతురాలయింది!' వాళ్ళు స్వామికి కనకాభిషేకం చేస్తామన్నారు. అప్పుడు స్వామి 'వెళ్ళిపోయింది రావాలి అంటే చేయండి' అన్నారు. 'ఏమిటి స్వామీ అలా అంటారు?' అంటే 'వద్దు, నేను కాదు నయం చేసింది. ఆ విశ్వేశ్వరుడు!' అన్నారు ప్రహ్లాదస్వామి. వీరు యాత్రలలో ఉన్నప్పుడే రమణాశ్రయంలో రమణమహర్షి శరీరం వదిలిపెట్టారు. అదేక్షణంలో ప్రహ్లాదస్వామి తోటివారితో ఆ విషయం చెప్పారు. తూర్పుగోదావరి జిల్లాలో సరస్వతి, మీనాక్షి అనే ఇద్దరు ఉత్తమమైన స్త్రీలు ఉన్నారు. వారు చిన్ననాటనే ఒంటరివారు కాగా మనశ్శాంతి కోసమై యాత్రలు చేసి వచ్చిన తరువాత ఒకనాడు ప్రహ్లాదస్వామి ఆశ్ర మంలో యజ్ఞం జరుగుతుంటే వచ్చి కూర్చు న్నారు. ఆ రాత్రి కలలో వారికి పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం, మందిరం లోపల శ్రీ కృష్ణ విగ్రహం అటూ ఇటూ షిరిడీబాబా, పర్తి బాబా ఫోటోలతో సహా ఆనాడు ప్రార్థనా మందిరం ఎలా ఉండేదో అలా ఉన్న దున్నట్లు దర్శనమయింది. పర్తిలో భజనలో కూడా వారు పాల్గొన్నారు. ఆ కల వారికెంతో మనశ్శాంతి చేకూర్చింది.

... సశేషం



బాబ్జి

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## చురుగ్గా మండల పరిషత్ భవన నిర్మాణం

కొయ్యూరు : కొయ్యూరు మండల పరిషత్ కార్యాలయ భవన నిర్మాణం చురుగ్గా జరుగుతుంది. రానున్న మార్చి నెలాఖరు నాటికి భవనం అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన మండల పరిషత్ కార్యాలయ భవనం స్థానే నూతన భవన నిర్మాణానికి వీలుగా 2017 అక్టోబర్‌లో క్యాపిటల్ ఎకౌంట్ నుంచి రూ.11కోట్లు మంజూరైంది. ఈ భవన నిర్మాణానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లాలం భవానీ, చేతుల మీదుగా గత 2017 నవంబరు శంకుస్థాపన చేశారు. అయితే భవన నిర్మాణానికి వీలుగా కేటాయించిన స్థలం విషయమై వివాదం తలెత్తిన నేపథ్యంలో నాటి నుంచి భవన నిర్మాణానికి అంతరాయం ఏర్పడింది. దీంతో ఎట్టకేలకు ప్రస్తుతం ఉన్న మండల పరిషత్ కార్యాలయం పక్కనే గల కృషి భవన్‌తో పాటు వ్యవసాయశాఖ గోదాం శిథిలావస్థలో ఉండటంతో వాటిని తొలగించి భవన నిర్మాణాలకు వీలుగా స్థలాన్ని సమకూర్చడంతో గత సెప్టెంబర్‌లో మండల పరిషత్ కార్యాలయ భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఆధునాతన సౌకర్యాల నడుమ నూతన భవన నిర్మాణం ప్రస్తుతం చురుగ్గా సాగుతుంది.

**వణికిస్తున్న చలిగాలులు**

రావికమతం : మండల ప్రజలను చలి గాలులు వణికిస్తున్నాయి. పెథాయ్ తుపాన్ సమయంలో మూడు రోజుల పాటు ప్రజలను చలి వణికించింది.

## ఏడబ్ల్యూసిని ప్రైవేటు భవనంలోకి మార్చాలి

**అంగన్వాడీ అసోసియేషన్(ఏఐటియుసి) జిల్లా అధ్యక్షులు ఎం.అప్పలరాజు**



సిడిపిఒకి వినతిపత్రం అందజేస్తున్న అప్పలరాజు

నర్సీపట్నం : అమలాపురం-1 ఏడబ్ల్యూసి శిథిలావస్థలో ఉన్నందున ఏడబ్ల్యూసిని ప్రైవేటు భవనంలోకి మార్చాలని అంగన్వాడీ అసోసియేషన్(ఏఐటియుసి) జిల్లా అధ్యక్షులు ఎం.అప్పలరాజు కోరారు. ఈ సందర్భంగా బుధవారం సిడిపిఒ ఎం.శ్రీకళకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ అమలాపురం-1 ఏడబ్ల్యూసి పూర్తిగా శిథిలమైందన్నారు. వర్షాలు పడిన సమయంలో శ్లాబ్ కారుతుందన్నారు. భవనాన్ని రాష్ట్ర మంత్రి అయ్యన్నపాత్రుడు, ఎంపిపితో పాటు స్థానిక నాయకులు గోవిందు, గంగాధర్, స్థానిక పంచాయతీ కార్యదర్శి, పిఆర్ ఎఇ తదితరులు పరిశీలించారన్నారు. భవనాన్ని మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారన్నారు. ప్రీస్కూల్ పిల్లలు ప్రమాదానికి గురికాకుండా తక్షణమే భవనం మంజూరయ్యే వరకు ప్రైవేటు భవనం ఎడబ్ల్యూసిని నిర్వహించేలా చూడగలరని, చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రారంభమైన జన్మభూమి కార్యక్రమం



నాతవరం : మండలంలో వల్సంపేట, ఎం.బెన్నవరం గ్రామాల్లో బుధవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం ప్రారంభించారు. ఎంపిడిఒ ఎల్.యాదగిరీశ్వరావు టీమ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మండల ప్రత్యేకాధికారి, డిపిఒ వి.కృష్ణకుమారి ముందుగా గ్రామంలో చెత్త సంపద కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా రామాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఏ విధంగా మంజూరు చేస్తుంది, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏ విధంగా విడదీసింది, రాష్ట్రానికి ఉన్న సమస్యలను ప్రజలకు వివరించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ నిర్వహించారు. మధ్యాహ్నం వైడి.పేట, డి.ఎర్రవరం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, తాండవ ప్రాజెక్టు చైర్మన్ పారుపల్లి కొండబాబు, ఎంపిడిఒ యాదగిరీశ్వర రావు, తహశీల్దార్ కనకారావు, కోఆప్షన్ సభ్యులు చీపురుపల్లి రాజు పాల్గొన్నారు.

# 4న జనసేన, వామపక్ష పార్టీల సమావేశం



అశోక్ బయపురెడ్డి

నర్సీపట్నం : జనసేన పార్టీతో పాటు వామపక్ష పార్టీలు(సిపిఐ, సిపిఎం) చేయూతగా ఉద్యమ స్ఫూర్తితో ఒక వేదికగా ఈ నెల 4న నర్సీపట్నం ఎన్జీఒ హోమ్‌లో సమావేశం ఏర్పాటు చేసినట్లు జనసేన పార్టీ జిల్లా కమిటీ సభ్యులు (సోషల్ జస్టిస్ విభాగం) అశోక్ బయపురెడ్డి తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం చేస్తూ రాబోయే ఎన్నికల విజయకేతనం తీసుకువచ్చేందుకు, అదే విధంగా నర్సీపట్నం నియోజకవర్గ సమస్యలు పరిష్కరించే లోకల్ మేనిఫెస్టోను తెలియజేయడం కోసం ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

రానున్న రోజుల్లో సిపిఐ, సిపిఎం లతో కలిసి ఉద్యమాలు తీవ్రతరం చేస్తా మన్నారు. కావున ఈ సమావేశంకు జన సైనికు లందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

# రేవిడి గ్రామంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం



భీమునిపట్నం: మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు పద్మనాభం మండలం రేవిడి గ్రామంలో...

బుధవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జడ్పీ చైర్పరశన్ లాలం భవానీ భాస్కరరావు, డిఎల్ డీఏ చైర్మన్ గాడు వెంకటప్పడు, ఏఎంసీ చైర్మన్ కోరాడ నాగభూషణం, గిడ్డంగుల డైరెక్టర్ మణిశంకర నాయుడు, పద్మ నాభం మండల పార్టీ అధ్యక్షుడు కాళ్ల నగేష్, జడ్పీటీసీ దామోదర రావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు, ప్రజలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిపాదించిన పనులను ఎన్నికల కోడ్ వచ్చేలోగా ప్రారంభిస్తాం

**ఛైర్‌పర్సన్ ప్రసాదుల రామకృష్ణ**



విజయనగరం : ప్రతి వార్డులో కోటి రూపాయల వ్యయంతో కొత్తగా ప్రతిపాదించిన పనులను ఎన్నికల కోడ్ వచ్చేలోపు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. ఈమేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వార్డుల్లో కొత్తగా ప్రతిపాదించిన పనులకు జనవరి మూడవ వారానికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, చివరి వారంలో పనులను ప్రారంభిస్తామన్నారు. టెండర్లు ప్రక్రియ పూర్తయి ప్రారంభించిన పనులకు ఎన్నికల కోడ్ అడ్డంకి కాబోదన్నారు. పనులను వేగవంతం చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారన్నారు. పట్టణంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు. ప్రతీవార్డులో సిసి, బిటి రోడ్డులను, కాలువలను వేయడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతామన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పవలసిన అవసరం తమకు లేదన్నారు. ప్రతిపక్షాల మాటలను పట్టించుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. ఎన్నికలు సమీపించినప్పుడు దొంగ ఇళ్లపట్టాలు ఇవ్వడం, మంజూరుకాని శిలాపలకాలు వెయ్యడం వంటి రాజకీయ జిమ్మిక్కులు ప్రతిపక్ష నాయకు లకే బాగా తెలుసునని ఎద్దేవా చేశారు. గడిగెడ్డ ద్వారా ఫిబ్రవరి నుండి అదనపు నీరు సరఫరా జరుగు తుందని, తద్వారా పట్టణంలో త్రాగునీటి సమస్యకు కొంత పరిష్కారం లభిస్తుందన్నారు. అలాగే ప్రతీ వార్డులో సురక్షిత త్రాగునీటిని అందించడానికి ఆర్ఓ ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. ప్రతీ వార్డులో అదనంగా రెండు చేతి బోర్లను ఏర్పాటు చేసామన్నారు.

# జగన్ అధికారంలోకి రావడం ఖాయం

**వైసీపీ యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త యు.వి.రమణమూర్తిరాజు**



అచ్యుతాపురం : రానున్న ఎన్నికల్లో వైసిపి విజయభేరి మోగించి జగన్ అధికారంలోకి రావడం ఖాయమని వైసిపి యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త యు వి రమణమూర్తిరాజు (కన్నబాబు రాజు) అన్నారు .బుధవారం ఆయన మండలంలో నునపర్తి గ్రామంలో మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) తో కలిసి రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి నవరత్నాల పతకాలను వివరిస్తు కరపత్రాలను పంపిణి చేశారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే మీసాల గీత



విజయనగరం : సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టామని, ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. విజయనగరం పట్టణంలో 15, 17, 33, 1, 25వ వార్డులలో బుధవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రభుత్వ పథకాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నా జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రాలను అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు, పింఛన్లు అందజేస్తామన్నారు. పేద ప్రజల సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వం ధ్యేయమన్నారు. పట్టణంలో అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు సమానంగా జరుగుతున్నాయన్నారు. అపోహలకు తావులేకుండా తాము చేస్తున్న కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ఏవేవో మాట్లాడుతున్నాయని, తాము ఇవేమీ పట్టించుకోమన్నారు. పేద ప్రజల అభివృద్ధే ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు.

పేదరికం, ఆర్థిక అసమానతలు లేని సమాజమే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమన్నారు. జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల కనకమహాలక్ష్మి, ఎఎంసి చైర్మన్ సైలాడ త్రినాధ్ , గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొద్దల నర్సింగరావు, కౌన్సిలర్లు ఆదుర్తి వాసుదేవరావు, బలివాడ లలిత, సోము శ్రవంతి, మైలపల్లి పైడిరాజు, కరణం విజయలక్ష్మి, అసిస్టెంట్ కమిషనర్ కనకమహాలక్ష్మి, సిటి ప్లానింగ్ ఆఫీసర్లు హరిదాసు, శోభన్‌బాబు, ఎంఇ మత్స్యరాజు, డిఇ వంశీ, ఇతర శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ టీడీపీ

**- చెత్తనుండి సంపద తయారు కేంద్రం ప్రారంభం - జన్మభూమి మాఊరులో ఎమ్మెల్యే బండారు**



పరవాడ: అభివృద్ధికి కేరాఫ్ తెలుగుదేశంపార్టీ అని పెందుర్తి శాసనసభ్యులుబండారు సత్యనారాయణమూర్తి అన్నారు.పరవాడ మండలము పెదముషిడివాడగ్రామంలో చెత్తనుండి సంపద తయారు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులుబండారుసత్యనారాయణ మూర్తి హజరైఅయనచేతులుమీదగా ప్రారంబించారు.అనంతరము పెదముషిడివాడ, కన్నూరులో జరిగిన జన్మభూమి మావూరు కార్యక్రమానికిహజరైన్నారు. ఈకార్యక్రమాన్నీ ఉద్దేశించి అయన మాట్లడుతూ కుల,మత,వర్గ, విచేక్షణ లేకుండా లబ్దిదార్లుఅందరికీ సంక్షేమపధకాలుఅందించేడమే తెలుగుదేశంపార్టి ద్యేయమని ఈసంధర్భంగాఅయన అన్నారు. కోత్తగామంజూరైన పెన్షన్లు,రేషన్ కార్డులు లబ్దిదార్లుఅందరికీఅయనచేతులుమీదగా అందజేసారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి పైలజగన్నాదరావు,ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు,స్పెషల్ అఫీషర్ విజయ్ ప్రసాద్ ,తహశీల్దార్ కె.వి.వి.శివ,ఇఒఅర్ డి హేమసుందర్ ,పంచాయితీ కార్యదర్శి ప్రసన్నకుమా,ఎంపిటిసి సభ్యులు సాలాపు అమ్మాజీగోవింద, వాణిజ్యవిభాగం అద్యక్షులు యలమర్తిబుజ్జి మరియు వివిద శాఖల అదికార్లు తదితరులు పాల్గొన్నారు.

# 300కోట్లు రూపాయల రుణ వితరణ..చెల్లింపు

**పారిశ్రామిక వేత్తలకు అవార్డుల ప్రదానం : ఆర్థిక సంస్థ బి.ఎం. శేషగిరిరావు**



విజయనగరం :రాష్ట్ర ఆర్థిక సంస్థ జిల్లాలో చిన్న మరియు మధ తరహా పారిశ్రామిక సంస్థల ఖాతాదారులకు ఉత్తమ పారిశ్రామిక వేత్తలను, మూడు విభాగాలుగా విభజించి అవార్డులు ప్రదానం చేసిందని విజయనగరం బ్రాంచ్ మేనేజర్ బి.శేషగిరిరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో స్థానిక వి.టి.అగ్రహారంలోని శివరామ కృష్ణ రోలింగ్ మిల్లు పారిశ్రామిక వేత్త ముచ్చు కుమార్ ఇతర భాగస్తులు అల్యూమియం పాత్ర తయారీ చేస్తూ ఆర్థిక సంస్థ ఖాతాదారునిగా కొనసాగుతున్నారని తెలిపారు. సకాలంలో రికవరీ అసలు , వడ్డీ చెల్లిస్తూ టి.ఆర్-2 ఖాతాదారునిగా గుర్తింపు పొందిన కుమార్‌కు జ్ఞాపిక, ధృవపత్రం ఇచ్చి సన్మానించారు.రుణ వితరణ కోటి రూపాయల నుంచి 2 కోట్ల వరకు భోగాపురం సంజీవి గ్రైనేట్స్ పారిశ్రామిక వేత్త శ్రీమతి జంపాల అలివేలు మంగమ్మ కటింగ్ మరియు పాలిధిన్ యూనిట్ పెట్టి 2013 నుంచి సకాలంలో రికవరీ అసలు, వడ్డీ చెల్లిస్తూన్నారని వీరిని కూడా సన్మానించామన్నారు. ఇక బక్కన్ ఫెర్రో ఎల్లోయిన్ ప్రేవేట్ లిమిటెడ్ (చింతలవలస) కొత్తవలసకు చెందిన పేరిచర్ల శివరామరాజు 1990 నుండి తాను తీసుకున్న రుణాన్ని సకాలంలో రికవరీ అసలు , వడ్డీ చెల్లిస్తూ గుర్తింపు తెచ్చుకున్నారని వీరిని కూడా సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.వి.ఫణిభూషణరావు సంస్థ ఎం.డి. సిద్ధార్ధజైన్ (ఐఎఎస్) తరపున పాల్గొన్నారు.

**యమ్ఓహెచ్‌యుఏ సిఫార్సులకనుగుణంగా**

# జివియంసి సేవాస్థాయి లక్ష్యాల సాధన

**- సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్**

విశాఖపట్నం : భారత ప్రభుత్వం హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిత్వశాఖ కొన్ని లక్ష్య ప్రమాణాలను నిర్దేశిస్తూ హేండ్ బుక్ ఆఫ్ సర్వీస్ లెవెల్ బెంచ్ మార్క్ సూచికల పత్రికలో ప్రచురించిన సూచికలు, సిఫార్సుల కనుగుణంగా జివియంసి పూర్వము సాధించిన సేవాస్థాయి లక్ష్యాలను 2018-19 సంవత్సరానికి నిర్దేశించుకొన్నట్లు సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జివియంసి గత సంవత్సరం నిర్దేశించుకొన్న నీటిసరఫరా, నీటి నిర్వహణ, ఘనవ్యర్థాల నిర్వహణ, వరద నీటి కాలువల నిర్వహణకు ప్రమాణాలు సాధించినట్లు వెల్లడించారు. సాధించిన లక్ష్య ప్రమాణాలు ప్రజల సమాచారం నిమిత్తం ఒక ప్రకటనలో పొందుపరిచారు. నీటి సరఫరా కనెక్షన్లు 90 శాతం, తలసరి నీటిసరఫరా 115 ఎల్.పి.సి.డి, నీటి మీటర్ల కనెక్షన్లు 30 శాతం, ఉచిత నీటిసరఫరా 30 శాతం, నిరంతర నీటి సరఫరా ఒక గంట, నీటి సరఫరా నాణ్యత 100 శాతం, ఫిర్యాదుల పరిష్కార సామర్థ్యం 95 శాతం, నీటిసరఫరా ధరల వసూలు శాతం 100 శాతం, నీటిసరఫరా ధరల సేకరణ సామర్థ్యత 90 శాతం గా పేర్కొన్నారు.

**మురుగు నీటి నిర్వహణ** : మరుగుదొడ్ల విస్తరణ 99 శాతం, భూగర్భ మురుగు కాలువల యొక్క విస్తరణ 60 శాతం, మురుగు కాలువల యొక్క సేకరణ సామర్థ్యం 60 శాతం మురుగు చికిత్స యొక్క సామర్థ్య సంపూర్ణత 60 శాతం, మురుగు చికిత్స యొక్క నాణ్యత 100 శాతం, మురుగు నీటి పున:రుత్పత్తి మరియు పునర్వినియోగ శాతం 5 శాతం, ఫిర్యాదుల పరిష్కార సామర్థ్యం 95 శాతం మురుగు నిర్వహణ ధరల సేకరణ సామర్థ్యం 15 శాతంగా వివరించారు.

**ఘనవ్యర్థాల నిర్వహణ** : ఇంటింటి నుండి ఘణవ్యర్థాల నిర్వహణ 100 శాతం, ఘణవ్యర్థాల సేకరణ సామర్థ్యం 100 శాతం, ఘణవ్యర్థాల వేర్పాటు 80శాతం,ఘణవ్యర్థాల ధరల వసూలు శాతం 80, ఘణవ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ శాతం 80 కాగా ఫిర్యాదుల పరిష్కార సామర్థ్యం 95 శాతం, ఘణవ్యర్థాల ధరల వసూలు 100 శాతం, ఘణవ్యర్థాల ధరల సేకరణ సామర్థ్యం 90 శాతంగా పేర్కొన్నారు.

**వరద నీటి కాలువలు** : వరద నీటి విస్తరణ 100 శాతం కాగా నీరు నిలిచిన సందర్భాలు / వరదల సంఖ్య జీరో గా వెల్లడించారు.

# కొనసాగుతున్న సహకార ఉద్యోగుల సమ్మె

యలమంచిలి రూరల్ : సహకార ఉద్యోగుల సమ్మె కొనసాగుతుంది. ప్రభుత్వం తమ పట్ల తీవ్ర వివక్ష చూపుతోందని, ఎన్ని విజ్ఞాపనలు చేసినా కనీస చర్యలు చేపట్టకపోవడం విచారకరమని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిసెంబరు 17న ప్రారంభించిన సహకార ఉద్యోగుల సమ్మె నేటికీ కూడా కొనసాగిస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపిలకు, ముఖ్యమంత్రికి కూడా తమ సమస్యల పరిష్కారం కోసం విజ్ఞాపనలు చేసుకున్నా ప్రయోజనం లేకపోయిందని, అందుకే తమ డిమాండ్లు సాధించుకునే వరకూ సమ్మెను కొనసాగిస్తామని ఉద్యోగులు అంటున్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



విశాఖపట్నం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలపై ఈ నెల 8 .9. తేదీల్లో జరిగే రెండు రోజులు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనండి అని సిఐటియు ఆఫీస్ చిన్న గంట్యాడ గాజువాక నందు కార్మిక సంఘాల నాయకులు ప్రెస్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా జి సుబ్బారావు. కిరీటం రాంబాబు. తదితర నాయకులు మాట్లాడు తూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ రైల్వే డిఫెన్స్ లో 100 పర్సెంట్ ఎఫ్డీఐని ఆపాలి అని అన్నారు స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు షిప్ యార్డ్ బి హెచ్ ఈ ఎల్ వర్క్ ఆర్డర్ ఇవ్వాలి అని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలలో వేతన ఒప్పందాలు వెంటనే చెయ్యాలి అని అన్నారు 44 కార్మిక చట్టాల పై దాడిని సవరణలను నిలిపివేయాలి అని అన్నారు బ్యాంకులు ఇన్సూరెన్స్ రంగాల్లో ప్రైవేటీకరణ విలీనాల నిలుపుదల చేయాలని అన్నారు కనీస వేతనం నెలకు 18వేలు నిర్ణయించాలి కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి అని అన్నారు ఆటో బిల్డింగ్ చిల్లర వర్తకులకు ఈఎస్ఐ పీఎఫ్ పెన్షన్ సమగ్ర చట్టం చేయాలి అని అన్నారు ఎం.వి. యాక్ట్ సవరణ బిల్లు ను రద్దు చేయాలని అన్నారు పర్మినెంట్ పనులలో కాంట్రాక్టు వ్యవస్థ రద్దు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు ఏన్ పి ఎస్ రద్దు చేయాలి అని అన్నారు ఓ పి ఎస్ కొనసాగించాలి అని అన్నారు స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని అన్నారు పెట్రోల్ డీజిల్ జీఎస్టీ పరిధిలోకి తేవాలి ధరలు తగ్గించాలి అని అన్నారు రైతులకు సబ్సిడీ గిట్టుబాటు ధరలు పెంచాలని అన్నారు ఆత్మహత్యలు ఆపాలి అన్నారు ఈ సందర్భంగా సిఐటియు ఐ ఎన్టో టియుసి ఏఐటియుసి హెచ్ఎంఎస్ వైఎస్ ఆర్ టియు ఐఎఫ్టియు ఏఐసిటియు ఉద్యోగ ఫెడరేషన్లు తదితరులు జనవరి 8 .9 .తేదీల్లో సమ్మెలో పాల్గొనవలసిందిగా అన్నారు. అనంత రం జనవరి 8. 9. సమ్మె పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో కె.వి రమణ నాగేశ్వ రరావు నాగరాజు లోకేష్ గోవిందరావు రమణ గోలగాని అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# 7న అరుకులో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలి

అనంతగిరి: 7వ తేదీన ప్రత్యమ్నాయం నూతన రాజకీయం కోసం జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం గిరిజన సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దీసరి గంగరాజు మాట్లాడుతూ జనవరి 7న అరుకులో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమస్య పరిష్కారం చెయడంలో పూర్తిగా విఫలమైయరని విమ ర్శించారు ఎన్నికల్లో బిజెపి టిడిపి వైయస్ ఆర్ పార్టీలను ఓడించి ప్రజల కోసం పోరాటం చేస్తున్న సీపీఎం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె మొసియ కొండలరావు దేవన్న నాగులు తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా జన్మభూమి సొంత పార్టీ నుండే తిరుగుబాటు

కొత్తపల్లి :కొత్తపల్లి మండలంలో రమణక్కపేట గ్రామం శ్రీరాంపురం గ్రామాలలో బుధవారం ఆరో విడత జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు రమణక్కపేటలో ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమవ్వాల్సిన జన్మభూమి కార్యక్రమం అధి కారులు రాకతో మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభమైంది జన్మభూమి కార్యక్రమం ప్రారంభం కాగానే రమణక్కపేట గ్రామస్తులు ఈ తెలుగుదేశం పాలనలో మీరు అభివృద్ధి చేశారని నిలదీశారు ఎస్సీ జెట్టీ పోరాడితే రైతులపై కేసులు పెట్టి జైలుకు పంపించి అది అభివృద్ధిగా చెప్పుకుని ఈ రోజు జన్మభూమి కార్యక్రమాలు అభివృద్ధి అని చెప్పుకుంటున్నారని సుబ్బిరెడ్డి అధికారులను పార్టీ నాయకులను నిలదీశారు మరోవైపు శ్రీరాంపురం గ్రామంలో ఎమ్మెల్యే ఎస్వీ ఎస్సెన్ వర్మ జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించగా దేశం పార్టీ మండల ఎం పి పి పేర్ల సత్యవతి కార్యక్రమాన్ని అడ్డుకున్నారు మండల ఎంపిపిగా పదవి చేపట్టిన కాన్నించి ఒక్క రోజు కూడా ఒక మండల ప్రెసిడెంట్గా పార్టీ ఏ రోజు నన్ను గుర్తించలేదని వాపోయారు మండలంలో ఏ కార్యక్రమం జరిగినా ఏ విషయాన్ని పార్టీ తనకి తెలియపరచడం లేదని కేవలం పేరుకు మాత్రమే మండల ప్రెసిడెంట్ నని చాలా చిన్నచూపు చూస్తున్నారని జన్మభూమి కార్యక్రమం కూడా తనకు తెలియకుండానే కార్యక్రమం మొదలుపెట్టారని పార్టీలో వాళ్ళ వాళ్ళ మనుషులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆమె వాపోయారు ఎమ్మెల్యే ఎస్విఎస్ వర్మ మాట్లాడుతూ రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

# నేడు రాష్ట్రస్థాయి మహిళా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రధానం

విశాఖపట్నం: సర్వ శిక్షాభియాన్ వారు సావిత్రీభాయి పూలే జయంతిని పురస్కరించు కుని ప్రభుత్వ పాఠశాలల్లోనూ మరియు సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించుచున్న పాఠశాలల్లోను పనిచేయుచున్న మహిళా ఉపాధ్యాయులకు, కాంట్రాక్టు మహిళా ఉపాధ్యాయులకు, సహిత విద్యా మహిళా ఉపాధ్యాయినులకు, వొకేషనల్ ఉపాధ్యాయులకు, మహిళా పార్ట్ టైమ్ ఇన్స్ట్రక్టర్స్‌కు రాష్ట్రస్థాయి మహిళా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రధానం రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖా మాత్యులు గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా 3వ తేదీ (గురువారం)న బీచ్‌రోడ్‌లోని ఆంధ్ర విశ్వవిద్యాలయం కన్వెన్షన్ హాలు నందు ఉదయం 11 గంటలకు నిర్వహించబడును. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ సర్వశిక్షాభియాన్, విశాఖపట్నం శాఖవారు నిర్వహించుచున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో 24 విభాగాల్లో 68 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయిలను అవార్డులు బహుకరించుచున్నారు. ఇందులో విశాఖపట్నం జిల్లా నుంచి ఐదుగురు మహిళా ఉపాధ్యాయినులు ఎంపిక కాబడ్డారు. స్కూల్ అసిస్టెంట్ విభాగంలో ఎం.టి. శ్రీదేవి ఎస్.ఎ. (ఎన్ఎస్) కెడిపిఎం హైస్కూల్, ఎస్ మణి, ఎస్‌జిటి ఎంపియుపిఎస్ వాకపల్లి, వి. సూర్యకుమారి స్పెషల్ ఆఫీసర్ కె.జిబి.వి. జికె వీది మండలం, వి. శాంతకుమారి సిఆర్‌టి (ఇంగ్లీష్) కెజిబివి అచ్చుతాపురం, టి. సరస్వతిదేవి సహితవిద్య ఉపాధ్యాయిని, భవిత సెంటర్, చోడవరంలు అవార్డులకు ఎంపిక కాబడినవారు. అవార్డు గ్రహీతలకు రూ. 25000 నగదు, 25 గ్రాముల వెండిపై బంగారుపూతతో పతకం, 12 వేలు ఖరీదుచేసే శామ్సంగ్ టాబ్, శాలువ మరియు ప్రశంసాపత్రం బహుకరించ నున్నారు.

ఈ కార్యక్రమానికి మంత్రులు, శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, రాష్ట్ర పథక సంచాలకులు, జిల్లా కలెక్టర్, రాష్ట్ర అధికారులు మరియు ఉభయ గోదావరి మరియు ఉత్తరాంధ్రా జిల్లాల నుంచి 2000 మంది మహిళా ఉపాధ్యాయినులు హాజరుఅవుతున్నారు.

# అలనాటి పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక



విశాఖపట్నం 'టర్నర్ చౌల్ట్రీ' వద్ద గల 'వైజాగ్ సెంట్రల్ మాల్' కన్నా ముందు అక్కడ 'సూపర్ బజార్' వుండేది. 1963 లో ఈ సూపర్ బజార్ స్థాపితం కన్నా ముందు ఈ విశాలమైన ఆవరణలో 'గవర్న్మెంట్ బేసిక్ ట్రైనింగ్ స్కూల్' అన్న పేరుతో ఒక ప్రభుత్వ పాఠశాల ఉండేది. అది 8వ తరగతి వరకు మాత్రమే. ఆ పాఠశాలలో చదువుకొని, 1963 అనంతరం విడిపోయి, వేర్వేరు మార్గాలలో జీవితాన్ని స్థిరపర్చుకున్న అలనాటి పూర్వవిద్యార్థులు, 55 సంవత్సరాల తర్వాత మళ్ళీ కలుసుకున్నారు. విడిపోయిన మిత్రుల కొరకు చాలా అన్వేషించగా, ప్రస్తుతానికి పన్నెండుమంది పునఃసంఘటితమైనారు. ఆ కలయికతో సరదాగా పాత మధుర స్మృతుల్ని గుర్తు చేసుకుంటూ ఎనలేని ఆనందోత్సాహాలతో మధురానుభూతిని పొంద గలిగారు. అందరూ కలిసి దసపల్లాలో విందార గించిన తర్వాత, అలనాటి 'పేర్ల కోనేరు'గా పేరొంది, ప్రస్తుతం 'విశాఖ జల ఉద్యానవనం'గా మారిన ప్రదేశాన్ని దర్శించి పాత జ్ఞాపకాల్ని మననం చేసుకొన్నారు. మృతిచెందిన ప్రాణమిత్రులను, ఉపాధ్యాయులను గుర్తు చేసుకొని తమ సంతాపం వ్యక్తంచేశారు. ఈ వార్త చూసి మరింత మంది మిత్రులు కలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ జీవన చరమస్థాయిలో పొందగలిగే అనుభవాలన్నీ అమూల్య ఆభరణాలే మరి!

# అంబేద్కర్ విగ్రహం వద్ద ఎటువంటి ఫ్లెక్సీలు పెట్టవద్దు

యానాం: స్థానిక డాక్టర్ అంబేద్కర్ సర్కిల్ లోని ఎటువంటి ఫ్లెక్సీలు పెట్టవద్దని దళిత నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ (పాతబస్టాండ్)లో భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహంవద్ద పలువు రు శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, పుట్టినరోజు ఫ్లెక్సీలు ఏర్పాటుచేయడం పట్ల వారు అభ్యం తరం తెలిపారు. పుదుచ్చేరి రాష్ట్ర వ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ వాటిని నియంత్రించడంలో అధికారులు పూర్తిగా విఫలమవ్వడంతో ప్రతిరోజు అనేక ఫ్లెక్సీలు ప్రధాన కూడలి అయిన అంబేద్కర్ సర్కిల్‌లో ఈ ఫ్లెక్సీలు దర్శనమివ్వడం అభ్యంతర కరమన్నారు. ఈ ఫ్లెక్సీల నివారణకు యానాం మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టకపోతే కోర్టును ఆశ్రయించవలసి వస్తుం దని పరోక్షంగా హెచ్చరించారు. ఎవరైనా ప్రకటనలు చేయవలసి వస్తే మున్సిపల్ అనుమతులు తీసుకోవలసి ఉంటుందని అలా తీసుకోకుండా ప్రకటనలు జారీచేస్తుంటే అధికారులు ఏమి చేస్తున్నారని వారు ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న ఫ్లెక్సీలను తక్షణం తొలగించి ఎటువంటి ప్రకటనలు పెట్టవద్దని పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయంపై పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ జి. గౌరీ సరోజలు చర్యలు చేపట్టాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సర్వీస్ పొడిగింపుపై హర్షం -శ్రీపాద



అమలాపురం: రాష్ట్ర, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలకు ప్రస్తుతం ఉన్న సర్వీసుకు ఏడాది పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు 101ను జారీ చేయడం పట్ల రికార్డ్, అవార్డు సాధకుల సంక్షేమ సంఘం (రావా రిజిస్టర్డ్) రాష్ట్ర కార్యదర్శి శ్రీపాద రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా రికార్డ్ మరియు అవార్డు గ్రహీ తలకు ప్రత్యేక వసతులు కల్పించాలని, అందుల్ల మరింత సమర్థవంతంగా వారు ప్రజాసేవ అందించగలరని సంస్థ అంతర్జాతీయ అధ్యక్షులు లయన్ డా.చింతా శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి పలుసార్లు విన్నవించు కోవడం జరిగిందన్నారు. దాని ఫలితంగా అవార్డు ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయస్సు 60 నుండి 61 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని ఆయన స్వాగతిస్తున్నామన్నారు. అలాగే వివిధ శాఖలలో ఉన్న జాతీయ , అవార్డు గ్రహీతలకు ఈ ఉత్తర్వులు వర్తింప చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# వైద్యసేవలు అందడం లేదు రోగుల ఆవేదన

యానాం: స్థానికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు వైద్యసేవలు, మందులు సక్రమంగా అందడంలేదని రోగులు వాపోతున్నారు. ఉదయం 8.30 గంటలకు వైద్యసేవలు ప్రారంభంకావలసి ఉన్నప్పటికీ అంతంత మాత్రంగా వైద్యులు ఉండటం వచ్చిన తరువాత ఒక గంటలోపు సేవలు ముగించుకొని వారు రూంలకు పరిమితం అవుతున్నారనారు. ఉదయం 10.30 గంటలకు ఓపి షీట్లు రాయడం ముగించివేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. మందుల విభాగంలో డాక్టర్లు రాసిన మందులు ఇవ్వడంలేదని వారు వాపోతున్నారు. రోగులకు సరైన సేవలు అందుతున్నాయాలేదనేది ఆసుపత్రి డిడి పర్యవేక్షించడంలేదన్నారు. స్పెషలిస్టు డాక్టర్లు 10 గంటలకు వచ్చి ఒక గంటలో రోగులకు సేవలు అందించి వెంటే వెళ్ళిపోతున్నారని వాపోతున్నారు. ఉదయం 8.30 నుండి 2 గంటల వరకు రోగులకు సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రైవేట్ క్లీనిక్‌లు ఏర్పాటుచేసుకొని పనిచేస్తున్న డాక్టర్లను తొలగించేలా చర్యలు చేపట్టాలని రోగులు డిమాండ్ చేశారు. రోగులకు కేటాయిస్తున్న నిధులను అధికారులు స్వాహచేయడంవలనే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయని వారు ఆందోళన వ్యక్తంచేశారు. ఆసుపత్రిలో జరుగుతున్న పరిస్థితులను నివారించేందుకు ఓ కమిటీని నియమించి దర్యాప్తుచేసి బాధ్యులైనవారిని కఠినంగా శిక్షించాలని వారు కోరారు.

# మళ్లీ తెదేపాకే పట్టం కట్టండి - జన్మభూమిసభలో నేతల పిలుపు



మాకవరపాలెం : రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టాలంటే మళ్లీ తెదేపా అధికారంలోకి వచ్చి తీరాలని పీఏసీయస్ అధ్యక్షులు అల్లు రాము నాయుడు పేర్కొన్నారు. మాకవరపాలెం మండ లంలోని శెట్టిపాలెం, జమీందారి గంగవరం, తూటిపాల, పాపయ్యపాలెం గ్రామాల్లో బుధ వారం ఆరోవిడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. శెట్టిపాలెంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామునాయుడు మాట్లా డుతూ అప్పుల్లో మునిగిన రాష్ట్రానికి పెద్దదిక్కుగా చంద్రబాబునాయుడు కష్టపడుతున్నారని, ఆయనకు ప్రజల ఆశీర్వాదం అందించి, మళ్లీ గెలిపించాలని పిలుపునిచ్చారు. అన్ని శాఖల్లో అవినీతిని నియంత్రించి, రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబునాయుడు కృషిని అభినందించాల్సిన ప్రతిపక్షాలు, తమ స్థాయిని మరిచి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. రైతులకు రుణాల మాఫీ, మిని గోకులాల ఏర్పాటు, మహిళలకు డ్వాక్రారుణాల మాఫీ, నిరుద్యోగులకు యువనేస్తం పథకం, చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్లి కానుక, వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతులకు ఎన్టీఆర్ భరోసా తదితర పథకాలతో రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపిన ఘనత కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. అనంతరం ఆదరణ పథకం కింద పలువురు మహిళలకు పరికరాలను, బీసీ రుణాలతో పాడిపశువులను అందించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎం.ఉదయశ్రీ, ఉప ఎంపీపీ వబ్బలరెడ్డి వెంకటరమణ, విశాఖడెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో 6వ విడత జన్మభూమి కార్యక్రమం

పెద్దాపురం: పెద్దాపురం పట్టణం మరియు రూరల్ ప్రాంతాలలో 6వ విడత జన్మభూమి కార్యక్రమాలను మంత్రి చినరాజప్ప, పట్టణ చైర్మన్ రాజా సూరిబాబు రాజు ప్రారంభించారు. పెద్దాపురం మండలం తూర్పుపాకల, మర్లావ గ్రామాలలో జరిగిన గ్రామ సభలలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఇంటికి కుళాయి, రోడ్లు వెడల్పు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని మంత్రి తెలిపారు. ఆరోగ్య పథకం ద్వారా పేదవారికి కార్పొరేట్ ఆసుపత్రులలో నాణ్యమైన ఉచిత వైద్యంతో పాటు, మందులు కూడా ఉచితంగా అంద చేస్తామని, అర్హతగలవారికి ఫిచన్లు, ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రూ. 49 లక్షలతో డ్రైనేజ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వసంత రాయుడు, ఎంపిపి గుడాల రమేష్ జడ్‌పిటిసి శివనాగరాజు, ఎంపి.డి.ఒ. వసంతమాదవి, తహశీల్దారు బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. పెద్దాపురం పట్టణంలో జరిగిన 6వ విడత జన్మభూమి కార్యక్రమం చైర్మన్ రాజా సూరి బాబురాజు ఆధ్వర్యంలో పట్టణంలోగల 1, 2, 3, 4 వార్డులలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల ప్రజల సమస్య లు తెలుసుకొని, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత వార్డు కౌన్సిలర్లు, పురపాలక సంఘ అధికారులు, కమీషనర్ శేషాద్రి సిబ్బంది పాల్గొన్నారు.

# అనంతగిరి మండలంలో 6వ విడత జన్మభూమి - మాఊరు



అనంతగిరి: అనంతగిరి మండలంలోని టోకూరు పంచాయతీలో జరిగిన 6వ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన సంక్షేమ, ప్రాథమిక ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖామంత్రి కిడారి శ్రావణ్ కుమార్, ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడు సివేరి అబ్రహంలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజలు, విద్యార్థులతో మంత్రి శ్రావణ్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ చంద్రంబాబు ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఇంతవరకు జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ప్రతి గిరిజన కుటుంబానికి న్యాయం చేయాలని మా నాన్న గారు కిడారు సర్వేశ్వరరావు ఆశయం.. వారి ఆశయ సాధనకు నేను కృషి చేస్తాను అని అన్నారు. నాకు చిన్న వయస్సులో ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చింది ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలియపరచు కుంటున్నాని తెలిపారు గిరిజన గ్రామాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా న్యాయం చేసిందని ఇంకా ఏమైనా ప్రజలకు చేయవలసినవి ఉన్నట్లయిన అన్నీచేద్దామని తెలిపారు. ప్రజలకు అభివృద్ధి వైపు తీసుకువెలుతున్న ఇటువంటి ప్రభుత్వం మరలా అధికారంలోకి తీసుకొచ్చేందుకు అందరూ సహకరించాలన్న మంత్రి శ్రావణ్ కుమార్ అన్నారు.

టోకురు పంచాయతీ బగామరవలస గ్రామానికి రూ.7.5 లక్షలతో రక్షిత మంచినీటి పథకం మంజూరు బొర్రా జంక్షన్ లో యాత్రికుల కోసం సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరిన స్థానికులు. గిరిజన ప్రాంతాల్లోని అన్ని రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు స్థలం ఇస్తామని హామీ జన్మభూమిలో 700 కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం గిరిజన ప్రాంతాల్లో కూడా అన్ని గ్రామాల్లో కరెంటు సరఫరా చేస్తున్నాం. చంద్రన్నభీమా గొప్ప పతకం వెలుగు సిబ్బంది సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లాను వెలుగు ఉద్యోగులకు అన్ని విధాలుగా సిఎం అండగా ఉంటామన్నారు. ప్రాధాన్యత వారిగా అన్ని సమస్యలను పరిష్కరిస్తానని మంత్రి శ్రావణ్ కుమార్ అన్నారు. గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ఒక్కో గిరిజన కుటుంబానికి చలిని తట్టుకునేందుకుగాను రెండు రగ్గులు పంపిణీ చేస్తున్నాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు ఈ కార్యక్రమంలోపాడేరు సబ్కలెక్టర్ వెంకటేశ్వరరావు అనంతగిరి ఎమ్పీపి గుజ్జెలపైడితల్లి జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు కొట్యాడ అప్పారావు యస్సీ యస్టీ కమీషన్ సభ్యులు సీవేరి అబ్రహం మండలపార్టీ అధ్యక్షుడు అంటిపర్తి బుజ్జి బాబు అనంతగిరి ఎమ్పీడీఓ రమేష్ రామన్ తహసీల్దార్ శెట్టి లింగయ్య ఐసిడిఎస్ పీ ఓ శారద మండలంలో నుంచి అధికారులు అనదికారులు పాల్గొన్నారు

# దేవస్థానం అభివృద్ధికి కృషి : ఈవో త్రినాధరావు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరిపై వెలసిన శ్రీవీర వేంకట సత్యనారా యణమూర్తి దేవ స్థానంలో భక్తులకు సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత నిస్తా నని దేవస్థానం ఈవో వేంద్ర .త్రినాధరావు అన్నారు.రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ రాజమండ్రి ప్రాంతీయ కమిషనర్ గా విధులను నిర్వర్తిస్తున్న ఆయన అన్నవరం రత్నగిరి దేవస్థానం కార్యనిర్వహణ అధికారిగా అదనపు బాధ్యతలను బుధవారం ఆయన స్వీకరించారు. అనంతరం ఆయన తన కార్యాలయంలో బుధ వారం నిర్వహించిన స్థానిక మీడియా సమావేశంలో తొలిసారిగా పాత్రికేయులతో ముఖాముఖిగా మాట్లాడారు. దేవ స్థానంనకు వివిధ రూపాలలో లభిస్తున్న వనరుల లభ్యతను బట్టి అభివృద్ధి పనులను మెరుగు పరుస్తాం అన్నారు.ఇప్పటికే ప్రతిపాదించిన రూ.6.05 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అని, ఇవి మార్చి 2019 తో పూర్తయ్యే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. అప్పటికి ఇంకా మిగిలిన అభివృద్ధి పనులు ఉంటే టెండర్ల ప్రక్రియ ఖరారు కావలసి ,ఉన్నతాధికారుల అనుమతు లను తీసుకోవాల్సి ఉంటే తీసుకొని వాటిని కూడా, త్వరలో సకాలంలో పూర్తి చేస్తా మన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు రాత్రి బస సౌకర్యం నిమిత్తం అదనపు గదులను కేటాయించాల్సి ఉంటుంది అన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటే వారికి అదనపు గదుల సౌకర్యం కల్పనకు కృషి చేస్తామని ఈవో అన్నారు. భక్తులు దేవస్థానమునకు పాదం మోపినది మొదలు పూజ, వ్రతాలు, దర్శనం పూర్తి చేసుకొని తిరిగి దేవస్థానాన్ని విడిచి పెట్టి వెళ్లే వరకు పూర్తిగా మంచి అనుకూల భద్రతా వాతావరణం కల్పిస్తామని దేవస్థానం ఈవో వేంద్రి. త్రినాధరావు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సహాయ కమిషనర్ ఈరంకి.జగన్నాధరావు, పిఆర్వో తులా.రాముడు ఉన్నారు.

# చిత్రభాను

# కిల్లర్ హన్సిక



హన్సిక కథానాయికగా అరంగేట్రం చేసి దాదాపు పదిహేనేళ్లు అవుతోంది. సుదీర్ఘ ప్రయాణంలో గ్లామర్ పాత్రల్లోనే ఎక్కువగా కనిపించింది ఈ సొగసరి. గత కొంతకాలంగా తమిళ, తెలుగు భాషల్లో హన్సిక నటించిన సినిమాలు పరాజయాలుగా నిలుస్తుండటంతో మూస కథాంశాలకు దూరంగా ఉంటున్న ఆమె ప్రయోగాలకు ప్రాధాన్యతనిస్తున్నది. తాజా తమిళ చిత్రం మహా లో ప్రతినాయిక పాత్రలో కనిపించబోతున్నది. రకరకాల మారు వేషాలతో అందరిని మోసం చేసే కిల్లర్‌గా హన్సిక పాత్ర ఈ సినిమాలో వినూత్నంగా సాగుతుందని చిత్రబృందం చెబుతున్నది. ఆమె కెరీర్‌లో యాభయ్యావ సినిమా ఇది. క్రైమ్ థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి జమీల్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణను జరుపుకుంటున్నది. తెలుగులో హన్సిక ఎన్టీఆర్ బయోపిక్‌లో అతిథి పాత్రతో పాటు సందీప్‌కిషన్‌తో మరో సినిమా చేస్తున్నది.

# నటి ఘాటుగా!



హీనా ఖాన్ బుల్లితెర భామ అయినప్పటికీ బాలీవుడ్ తరాలకు సమానమైన అందంతో యువతలో క్రేజ్ తెచ్చుకుంది. హీనా ఖాన్ సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో యువతకు చేరువైంది. హీనా ఖాన్ చేసే ఫోటో షూట్స్ మతి పోగొట్టేలా ఉంటాయి. ఇక బిగ్ బాస్ 11 షోలో పాల్గొన్న తర్వాత హీనాఖాన్ క్రేజీ సెలబ్రిటీగా మారిపోయింది. ఎలాంటి విషయం గురించి అయినా హీనా ఖాన్ ఘాటైన వ్యాఖ్యలు చేయడానికి తడబడదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పోర్న్ గురించి మాట్లాడి సెగలు రేపింది. హీనా ఖాన్ తాజా ఇంటర్వ్యూలో తన మనసులోని అభిప్రాయాలని బయట పెట్టింది. మగాళ్లలో మీకు సెక్సీగా అనిపించేది ఏది అని ప్రశ్నించగా.. హీనా ఖాన్ వారి తెలివి అని తెలిపింది. ఓ అబ్బాయి తెలివైన వాడు అయితే ఫిజికల్ గా ఇలా ఉన్నా పరవాలేదు. ఎందుకంటే అతని తెలివితేటలతో తనని తాను ఎలా మలచుకోవాలో తెలుస్తుంది.

అందువలనే తాను తెలిపివైన వారిని ఇష్టపడతానని హీనా ఖాన్ తెలిపింది. తొలిసారి పోర్న్ చూసినప్పుడు తొలిసారి పోర్న్ చిత్రాలు చూసినప్పుడు ఎలా ఫీల్ అయ్యారు అనే ప్రశ్నకు హీనా ఖాన్ తడుముకోకుండా సమాధానం ఇచ్చింది. పోర్న్ గురించి ఇక చెప్పేదేముంది.. గుడ్లప్పగించుకుని చూశా అని హీనా ఖాన్ తెలిపింది. హీనా ఖాన్ ఇంటర్వ్యూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గతంలో పలు సందర్భాల్లో హీనా ఖాన్ ఇలాంటి బోల్డ్ స్టేట్ మెంట్స్ ఇచ్చింది. అలా భ్రమ పడుతుంటారు మహిళలు మగాళ్ల వద్ద దాచాలనుకునే విషయం ఏంటి అని ప్రశ్నించగా.. అబ్బాయిలకంటే అమ్మాయిలకే సీక్రెట్స్ ఎక్కువగా ఉంటాయి. చాలా సీక్రెట్స్ అమ్మాయిలు బయటకు చెప్పరు. చెప్పకపోవడమే మంచింది. కానీ అబ్బాయిలు మాత్రం తాము అమ్మాయిలని బాగా గమనిస్తున్నామని భ్రమపడుతుంటారని హీనా ఖాన్ తెలిపింది. వాస్తవానికి అమ్మాయిల కళ్లుగప్పి అబ్బాయిలు ఏపని చేయలేరు. వాళ్లకు అన్నీ తెలిసిపోతుంటాయి అని హీనా ఖాన్ తెలిపింది. తొలి బాలీవుడ్ చిత్రంలో హీనా ఖాన్ పలు టివి షోలతో బిజీగా గడుపుతోంది. అదేవిధంగా తన బాలీవుడ్ డెబ్యూ మూవీలో కూడా నటిస్తోంది. హీనా ఖాన్ ఈ చిత్రంలో కాశ్మీరీ అమ్మాయిగా నటిస్తుండడం విశేషం. టైటిల్ ఇంకా ఖరారు కాని ఈచిత్రం లేడి ఓరియెంటెడ్ కథతో తెరకెక్కుతోంది. సిటీ లైఫ్, టెక్నాలజీ లాంటి అంశాలతో ఈ చిత్రం తెరకెక్కుతోంది.

# రాంచరణ్ సంక్రాంతికి.. బాలయ్య దసరాకి!





నందమూరి బాలకృష్ణ ఎన్టీఆర్ బయోపిక్ చిత్రంతో బిజీగా ఉన్నాడు. క్రిష్ జాగర్లమూడి దర్శత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఎన్టీఆర్ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంపై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. బాలయ్య రాజకీయాల్లో బిజీగా ఉంటున్నా సినిమాల జోరు మాత్రం తగ్గించడం లేదు. కుర్రాళ్లతో పోటీ పడుతూ సినిమాలు చేస్తున్నాడు. ఎన్టీఆర్ బయోపిక్ చిత్రం తరువాత బాలయ్య నటించే సినిమాల గురించి ఆసక్తికర వార్తలు వస్తున్నాయి. వివి వినాయక్ దర్శత్వంలో, బోయపాటి దర్శత్వంలో అంటూ ప్రచారం జరుగుతోంది. బాలయ్య, బోయపాటి శ్రీను కాంబినేషన్ అంటే నందమూరి అభిమానుల్లో ఒక్కసారిగా అంచనాలు పెరిగిపోవడం ఖాయం. ఎందుకంటే వీరిద్దరి కాంబినేషన్ లో సింహా, లెజెండ్ అనే సూపర్ హిట్ చిత్రాలు వచ్చాయి. ఎలాంటి సింహా ముందు వరకు బాలయ్య నటించిన చాలా చిత్రాలు నిరాశపరిచాయి. కానీ బోయపాటి సింహా చిత్రంలో బాలయ్యని పవర్ ఫుల్ గా ప్రెజెంట్ చేసి నందమూరి ఫ్యాన్స్ ని ఖుషి చేశాడు. ఆ తరువాత వచ్చిన లెజెండ్ చిత్రం కూడా సూపర్ హిట్ గా నిలిచింది. వినయ విధేయ రామ ప్రస్తుతం బోయపాటి శ్రీను మెగా పవర్ స్టార్ రాంచరణ్ తో వినయ విధేయ రామ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రెండు పాటల మినహా వినయ విధేయరామ చిత్రం షూటింగ్ మొత్తం పూర్తయింది. ఈ చిత్రం విడుదల తరువాత బోయపాటి తీరిక పడనున్నాడు. ఆ తరువాత బాలయ్యతో తెరకేకించే చిత్రంపై దృష్టి పెడతాడని సమాచారం. మార్చి నుంచి ఇప్పటికే బాలయ్య కోసం సిద్ధం చేసి ఉన్న కథకు తుదిమెరుగులు దిద్ది మార్చి నుంచి సినిమాని ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఆ లోపు బాలయ్య నటిస్తున్న ఎన్టీఆర్ బయోపిక్ రెండు భాగాలూ విడుదలైపోతాయి. హీరోలని పవర్ ఫుల్ గా చూపించడంలో బోయపాటి శ్రీను ఆరితేరిపోయారు. ఆయన సినిమాలన్నీ గమనిస్తే ఊరమాస్ అనిపించే యాక్షన్ సన్నివేశాలు ఉంటాయి. మాస్ ప్రేక్షకులు బోయపాటి చిత్రాలని ఇష్టపడేది అందుకే. దసరా కానుకగా బోయపాటి శ్రీను తన చిత్రాల్ని వేగంగా చిత్రీకరిస్తారు. మార్చిలో బాలయ్య చిత్రాన్ని మొదలు పెట్టి దసరాకు విడుదల చేయాలనేది ప్లాన్. ఈ చిత్రంలో బాలయ్య సరసన నటించే హీరోయిన్లు ఎవరు.. సంగీతం దర్శకుడు లాంటి విషయాలన్నీ త్వరలో తెలియనున్నాయి. బహుశా వినయ విధేయరామ చిత్రం విడుదలయ్యాక ఈ చిత్రం గురించి మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# అన్నం పెట్టే రైతులపై రాంగోపాల్ వర్మ నీఛమైన వ్యాఖ్యలు!



రాంగోపాల్ వర్మ పలు సందర్భాల్లో హద్దులు దాటే వ్యాఖ్యలు చేస్తూ వివాదాల్లో చిక్కుకుంటున్న సంగతి తెలిసిందే. వర్మ ఏ ఎంత మాట్లాడినా పబ్లిసిటీ కోసమే అనే అభిప్రాయం చాలా మందిలో నెలకొంది. ఇటీవల వర్మ సమర్పకుడిగా వ్యవహరించిన భైరవగీత చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రానికి వర్మ వద్ద అసిస్టెంట్ ఎడిటర్ గా పనిచేసిన సిద్ధు దర్శకుడిగా వ్యవహరించాడు. ఈ చిత్రం గురించి మాట్లాడుతూ ఓ టివి చర్చా కార్యక్రమంలో వర్మ రైతులని కించపరిచే వ్యాఖ్యలు చేశాడు. దీనితో నెటిజన్లు మరోసారి వర్మపై దుమ్మెత్తి పోస్తున్నారు. భైరవ గీత చిత్రంలో హద్దులు దాటే రొమాన్స్, లిప్ లాక్ సన్నివేశాలు ఎక్కుగా ఉండడంతో అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఓ టివి చర్చా కార్యక్రమంలో ఇలాంటి సినిమాలు తీసేకన్నా దేశానికి ఉపయోగపడే సినిమాలు చేయవచ్చుగా అని ఓ మహిళ వర్మకు చురకలంటించింది. నాకు రెస్పాన్సుబులిటీ లేదు. సమాజం పట్ల అంతకంటే ధ్యాస లేదు. నేను ఇలానే ఉంటా అంటూ మరోమారు వర్మ తన పైత్యాన్ని ప్రదర్శించాడు. రైతులంటే చిరాకు సదరు టివి యాంకర్ మాట్లాడుతూ.. వర్మ గారూ మీ దర్శత్వంపై పబ్లిక్ లో మంచి అభిప్రాయం ఉంది. ఇలాంటి చిత్రాలు చేసే బదులు రైతు సమస్యలపై సినిమా చేస్తే జనాల్లోకి బాగా వెళ్లే అవకాశం ఉందని తెలిపారు. దీనికి బదులిస్తూ. రైతులపై వర్మ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. 'రైతులంటే నాకు చిరాకు.. వాళ్ళు ఎప్పుడూ మట్టిలోనే ఉంటారు.. నాకు మట్టి అంటే అసహ్యం' అంటూ నీఛమైన వ్యాఖ్యలు చేశాడు. అందుకే రైతుల సినిమాలు తీయను అని వ్యాఖ్యానించాడు. అప్పుడు ఆలోచిస్తా ఒకవేళ రైతులు తుపాకులు, కత్తులు పట్టుకుంటే అప్పుడు ఆలోచిస్తా అని వర్మ తెలిపాడు. వర్మ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో దుమారం రేగుతోంది. నెటిజన్లు అతడిపై దుమ్మెత్తి పోస్తున్నారు. దేశానికి వెన్నెముకలాంటి రైతుపై ఇలాంటి వ్యాఖ్యలా చేసేది అంటూ విరుచుకుపడుతున్నారు. మరో వివాదాస్పద చిత్రంతో ఆర్జీవీ తెరకెక్కించే ప్రతి చిత్రం ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటూనే ఉంటుంది. ఎన్టీఆర్ బయోపిక్ కు పోటీగా వర్మ మరో వివాదాస్పద చిత్రం లక్ష్మీస్ ఎన్టీఆర్ తెరకెక్కించేందుకు సిద్ధం అవుతున్నాడు. ఎన్టీఆర్ జీవితంలో అత్యంత వివాదభరితమైన అంశాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తోంది.

# డోంట్ కేర్ అంటూ... అందాల ఆరబోతతో



నిఖిల్

మూవీ 'కిర్రాక్ పార్టీ'లో సెకండ్ హీరోయిన్‌గా నటించిన కన్నడ బ్యూటీ సంయుక్త హెగ్డేకు సంబంధించి థాలాండ్ ట్రిప్ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ట్రిప్పుకు సంబంధించిన బికినీ ఫోటోస్, వీడియోస్ ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేశారు. సౌత్ ఇండస్ట్రీలో హీరోయిన్‌గా నిలదొక్కుకోవడానికి స్ట్రగుల్ అవుతున్న సంయుక్త ఇకపై తెగింపుగా ముందుకు సాగాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగానే ఈ హాట్ ఫోటోస్ షేర్ చేసినట్లు స్పష్టమవుతోంది. ఈ ఫోటోలు షేర్ చేస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు సైతం చర్చనీయాంశం అయ్యాయి. ఇతరుల ఓపీనియన్ మార్చడానికి నీ సమయం వేస్ట్ చేసుకోవద్దు. నువ్వు చేయాల్సింది చేసేయ్. అది ఇతరులకు నచ్చినా, నచ్చక పోయినా డోంట్ కేర్ అని సంయుక్త వ్యాఖ్యానించారు. సంయుక్త హెగ్డే కన్నడ చిత్రం 'కిరిక్ పార్టీ' ద్వారా సంయుక్త హెగ్డే నటిగా తన కెరీర్ ప్రారంభించారు. ఈ సినిమా తెలుగులో కిరాక్ పార్టీ పేరుతో రీమేక్ కావడంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యారు. ఎంటీవీ రోడీస్, బిగ్‌బాస్ షోలో కూడా... 2016లో ఎంటీవీ రోడీస్ అనే రియాల్టీ షోలో పాల్గొని తన చైల్డ్ హుడ్ డ్రీమ్ నిజం చేసుకున్న సంయుక్త... 2017లో కన్నడ వెర్షన్ బిగ్ బాస్ షోలో కూడా కంటెస్టెంటుగా అవకాశం దక్కించుకున్నారు. 2018 అక్టోబర్లో ఎంటీవీ స్ప్లిట్స్ విల్లా 11 సీజన్లో వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చింది.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

## రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నంః సంతృప్తికర స్థాయిలో అర్హులు అందరికీ ప్రభుత్వ పథకాలను మంజూరు చేస్తున్నామని, ఇంకా ఎవరైనా సద్వినియోగం చేసుకోకుంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ పింఛను, రేషన్ కార్డు, శాశ్వత గృహం, చంద్రన్న బీమా పథకం తదితర పథకాలను ప్రభుత్వం పెద్ద ఎత్తున మంజూరు చేస్తున్నదన్నారు. బుధవారం జన్మభూమి - మావూరు కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా పద్మనాభం మండలం రేగిడిలో జరిగిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. నేటి నుండి 11వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో జన్మభూమి - మావూరు కార్యక్రమం పండగలా నిర్వహిస్తున్నామన్నారు. ఈ పది రోజుల పాటు అధికార బృందాలు గ్రామాలు, వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ వ్యక్తిగత, సామాజిక, సామూహిక సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. అధికార బృందాలకు స్థానిక సమస్యలను నివేదించి వాటిని రిష్కరించుకునేలా ప్రజలు చొరవ చూపాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రతీ గృహానికి ఎన్ని ప్రభుత్వ పథకాలు మంజూరు చేస్తున్నారో వివరాలను తెలియజేస్తూ ఆయా గృహాలకు స్టిక్కర్లను అధికారులు అంటిస్తారన్నారు. ఆయా స్టిక్కర్లపై తెలిపిన విధంగా ప్రభుత్వ పథకాలు అందకపోతే సంబంధిత అధికారులను సంప్రదించాలన్నారు. దళారులను ఎవరినీ ఆశ్రయించవద్దని, నేరుగా అధికారులనే సంప్రదించాలని ఆయన సూచించారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో సుమారు రూ. 17 వేల కోట్ల లోటు బడ్జెట్ సమస్యను ప్రభుత్వం ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రభుత్వం పెద్ద ఎత్తున అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రూ. 24 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు. పెట్టుబడి విధిగా ప్రతీ ఎన్‌హెచ్‌జి సంఘానికి రూ. 10 వేలు అందజేయడం జరిగిందన్నారు. భీమిలి నియోజకవర్గంలో ఈ మధ్య కాలంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరై సుమారు రూ. 2,700 కోట్ల విలువైన పలు పథకాలను మంజూరు చేశారన్నారు. 176 గ్రామాల్లో ప్రతీ ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు పంపిణీ చేసే పథకాన్ని మంజూరు చేశారన్నారు. తొలుత ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి అందరికీ వినిపించారు. అనంతరం ప్రజలందరితో ప్రతిజ్ఞ చేయించారు. పిల్లలకు అన్నప్రాసన చేయించారు. గర్భిణులకు, తల్లులకు, బాలింతలకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవానీ, విఎంఆర్‌డిఏ కార్యదర్శి శ్రీనివాస్, ఐసిడిఎస్ పిడి సునంద, పద్మనాభం తహశీల్దార్ అంబేద్కర్ , ఎంపిడిఓ నిర్మలా కుమారి, తదితరులు పాల్గొన్నారు.

### విశాఖలో 966 కార్ల అమ్మకాలతో

# వరుణ్ మారుతి ఆల్‌టైం రికార్డ్



విశాఖపట్నం: మారుతి అదీకృత డీలర్ వరుణ్ మారుతి, డిసెంబర్ నెల అమ్మకాలతో ఆల్‌టైం రికార్డు సాధించింది. ఈ సందర్భంగా విశాఖ షోరూంలో జరుపుకున్న సంబరాలలో వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభుకిషోర్ మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ & కర్ణాటక రాష్ట్రాల్లో డిసెంబర్ ఒక్క నెలలోనే 5075 కొత్త కార్లు మరియు 1367 ట్రూవాల్యూ కార్లను విక్రయించడం ద్వారా దేశవ్యాప్తంగా మారుతి సుజుకీ డీలర్లలో వరుణ్ మోటార్స్‌కి రికార్డు స్థాయి అమ్మకాలను సాధించామని, ఇది సరికొత్త ఆల్‌టైమ్ రికార్డ్ అని పేర్కొన్నారు.

వైజాగ్ మారుతి షోరూం ద్వారా 815 కొత్త కార్లు, నెక్సా ద్వారా 151 కార్ల అమ్మకాలతో విశాఖ కార్ల మార్కెట్‌లో ఇదో రికార్డ్, మారుతి సుజుకీ డీలర్లలోనే వరుణ్ మోటార్స్ ఇప్పటికీ రెండుసార్లు ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్ మరియు 14 సార్లు ప్లాటినం డీలర్‌గా నిల్చి అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది. ఈ కార్యక్రమంలో వరుణ్ మారుతి జనరల్ మేనేజర్లు అబ్బాస్ ఖాన్, ప్రసాద్ రాజు మరియు వరుణ్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలలో లింగ వివక్ష కారణంగా బాలికల సంఖ్య తగ్గుముఖం

## సేవ్ గర్ల్ చైల్డ్ ర్యాలీలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్





విశాఖపట్నం: గ్రామీణ ప్రాంతాలలో నేటికీ బాలికా శిశు జననం ఆర్థిక భారంగా భావించే పరిస్థితి ఉండడంతో మగపిల్లల సంఖ్యతో పొల్చితే బాలికా శిశు జననాలు తక్కువుగా ఉంటున్నాయని, ఈ విషయంలో ప్రజలను చైతన్య పరచాలని విశాఖ జిల్లా కలెక్టర్ కె. ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. బాలికా శిశువును రక్షించండి అనే నినాదంతో ఓబిజి సొసైటీస్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ వైద్య కళాశాల, ఆంధ్ర వైద్య కళాశాల సంయుక్తంగా నిర్వహించిన బుధవారం ర్యాలీని ఆయన ప్రారంభించారు. పుట్టబోయే పిల్లలు ఆడ, మగ అనేది తెలుసుకోవడానికి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం కూడా నేరమేనని ఆయన పేర్కొన్నారు.

గీతం విద్యా సంస్థల అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ సాంకేతిక ప్రగతిలో వివిధ రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నప్పటికీ లింగ వివక్షణ సమాజాన్ని వదలకపోవడం విచారకరమన్నారు. స్త్రీ, పురుషులు సమానం అన్న భావన ఉన్నప్పుడు సమాజం ప్రగతి సాధిస్తుందన్నారు. ఈ ర్యాలీలో దాదాపు 500 మంది వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



జగనన్నకు తోడుగా పాదయాత్రలో కలిసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్‌ఛార్జ్ కెకె రాజు

**డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో 1985-90 సంవత్సరంలో ఇంటర్ మరియు డిగ్రీ బి.కాం చదువుకున్న విద్యార్థులు 28 సంవత్సరాల తరువాత సిబిఎం కాంపౌండ్‌లో ఉన్న మంత్రీస్ హోటల్లో ఆత్మీయ కలయిక ఏర్పాటు చేయడం జరిగింది. వారు అప్పటి జ్ఞాపకాలను ఆనంద క్షణాలను నెమరు వేసుకుంటూ ఉత్సాహంగా ఒకరిని ఒకరు పలకరింపులతో ఆ ప్రాంగణం అంత నూతన సంవత్సర వేడుకలు చేసుకుంటూ వేదికైన దృశ్యం**



# పంత్ స్లెడ్జింగ్‌పై స్పందించిన ఆస్ట్రేలియా ప్రధాని

భారత క్రికెటర్లకు ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మోరిసన్ విందు ఇచ్చిన సందర్భంగా ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. రిషబ్ పంత్‌ను పరిచయం చేస్తుండగా నాకు ఇతడి స్లెడ్జింగ్ కూడా తెలుసు అని నవ్వులు పూయించారు. న్యూ ఇయర్ రోజు భారత జట్టుకు ఆస్ట్రేలియా ప్రధాని విందు ఇచ్చారు. రిషబ్ పంత్ తెలుసు.. అతడి స్లెడ్జింగ్ చూశానన్న ప్రధాని. నాలుగో టెస్ట్ సిడ్నీలో గురువారం ప్రారంభం భారత్ - ఆస్ట్రేలియాల మధ్య జరుగుతున్న బోర్డర్ గావస్కర్ టెస్ట్ సిరీస్‌లో టీమిండియా యువ వికెట్ కీపర్ రిషబ్ పంత్ చేసిన స్లెడ్జింట్ మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత క్రికెట్ జట్టు నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ప్రధాని స్కాట్ మోరిసన్ ఇంటికి వెళ్లింది. చివరి టెస్ట్ కోసం ఇరు జట్లు సిడ్నీ చేరుకున్నాయి. భారత క్రికెటర్లకు ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మోరిసన్ విందు ఇచ్చిన సందర్భంగా ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. రిషబ్ పంత్‌ను



పరిచయం చేస్తుండగా.. ఇతను నాకు ఎందుకు తెలియదు.. పంత్.. నీవు స్లెడ్జ్ చేశావ్ కదా. నీ స్లెడ్జింగ్‌ను స్వాగతిస్తున్నాను. ఆటతో పాటు మేం ఇలాంటి రసవత్తర పోరునే ఇష్టపడతాం అని ప్రధాని మోరిసన్ అనడంతో Ind Vs Aus: పంత్ స్లెడ్జింగ్‌పై స్పందించిన ఆస్ట్రేలియా ప్రధాని పంత్‌తో పాటు అక్కడున్న వారు గట్టిగా నవ్వేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మెల్‌బోర్న్‌లో జరిగిన కీలకమైన మూడో టెస్ట్‌లో ఆసీస్ కెప్టెన్ టీమ్ పైన్, భారత కీపర్ పంత్‌ల మధ్య స్లెడ్జింగ్ జరగడం తెలిసిందే. పంత్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో జట్టులోకి ధోని వచ్చాడు. ఇక నువ్వు ఇక్కడే మా బిగ్‌బాష్ లీగ్ ఆడుకో. మా దేశంలో సెలవులను అస్వాదించు. నువ్వు మా ఇంట్లో బేబీ సిట్టర్‌గా ఉంటే మేమిద్దరం సినిమాని ఎంజాయ్ చేస్తామంటూ ఆసీస్ కెప్టెన్ పైన్ స్లెడ్జింగ్ చేశాడు. మనం ఓ ప్రత్యేక అతిథిని చూస్తున్నాం. పెద్దగా బాధ్యతలేని పని. అదే తాత్కాలిక కెప్టెన్ అని పంత్ సైతం ఘాటుగానే బదులిచ్చాడు.

చివరిదైన నాలుగో టెస్ట్ సిడ్నీలో గురువారం (జనవరి 3) నుంచి ప్రారంభం కానుంది. 2-1తో ఆధిక్యంలో ఉన్న విరాట్ కోహ్లీ సేన సిడ్నీ టెస్టులో నెగ్గి సిరీస్ కైవసం చేసుకుని చరిత్ర సృష్టించాలని భావిస్తోంది.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com